APTEL 2009/31957 NEELAGIRI VARTHA TELUGU DAILY neelagirivartha@gmail.com

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త తెలుగు దినపత్రిక

ఏపీ & తెలంగాణ | ఎడిటర్ : గుంటోజు విష్ణుమూర్తి | శుక్రవారం | 15-11-2024 | సంపుటి : 15 | సంచిక : 131 | పేజీలు : 12 | వెల : 5/-



విరామం ఎరుగని విలేకరుల విన్నపాలు 2లో



వేములవాడ ఆలయ అభివృద్ధి అత్యంత ప్రాధాన్యం 2లో

# రేవంత్ భూదాహం.. రైతన్నకు ద్రోహం..



- సీఎం తీరుపై మాజీ మంత్రి కేటీఆర్ విమర్శలు
- లగచర్ల రైతులకు అండగా ఉంటామని వెల్లడి
- మ్యాక్స్‌బీన్ కంపెనీ కోసం భూములు స్వాధీనం
- ఎస్సీ, ఎస్టీ, బీసీల భూముల్లో రియల్ ఎస్టేట్ దందా
- నరేందర్‌రెడ్డి ఏమైనా టెర్రరిస్టా?
- కిడ్నాప్‌లా అరెస్టు ఎలా చేస్తరు?
- ఇందిర ఎమర్జెన్సీ తలపిస్తున్న రేవంత్ సర్కారు
- అందుకే ఇంటర్నెట్ ఆపేసి మరీ రైతన్నల అరెస్టు
- సీఎం సొంత ఇలాఖాలో రైతులు అరెస్టు
- మహారాష్ట్రలో ప్రచారానికి ముఖ్యమంత్రి
- రేవంత్‌కు ఒంటరిగా కొడంగల్ వెళ్లే దమ్ముందా?

**బ్యూరోచీఫ్ - నీలగిరివార్త :** కేబీఆర్ పార్కులో వాకింగ్ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి ని మఫ్టీలో ఉండి పది మంది గూండాల మాదిరిగా ఎత్తుకు వెళ్తే అది అరెస్టంటరా? లేక కిడ్నాపా? ఆయనేమైనా టెర్రరిస్టా? నరేందర్‌రెడ్డి భార్యకైనాకనీసంఅరెస్టు సమాచారం ఇచ్చిండ్రా? పోలీసులే సమాధానం చెప్పాలి. లగచర్ల ప్రజల తరపున తప్పకుండా న్యాయ పోరాటం చేస్తామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు. ఆ గ్రామ ప్రజలకు అండగా ఉంటాం. తప్పకుండా ఆదుకుంటామని కేటీఆర్ పేర్కొన్నారు. తెలంగాణ భవన్‌లో లగచర్ల బాధిత మహిళలతో కేటీఆర్ సమావేశమై వారి బాధలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ లగచర్ల తండాల మహిళలు మాటలు విన్నారు. సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, అడ్డగోలుగా మాట్లాడుతున్న మంత్రులను ఒక్కటే అడుగుతున్నా! మేం రెచ్చగొడితే, మేం పైసలు ఇస్తే కొట్లాడమంటే కొట్లాడేవారిలాగా వీళ్లు కనబడుతున్నారా? బాధిత మహిళలు ఇంత స్పష్టంగా, డైరెక్ట్‌గా చెబుతున్నారు. భూములు తీసుకుంటామని నోటీసులు ఇవ్వలేదు. చెప్పలేదు. ఫార్మా కంపెనీ వల్ల లాభం ఏంటో చెప్పలేదు. 9 నెలల నుంచి ఆందోళన చేస్తుంటే ఏ ఒక్కరు కూడా పట్టించుకోలేదు. ఎన్నికల తర్వాత మరుసటి నెల నుంచి పంచాయితీ జరుగుతుందని బాధిత మహిళలు తెలుపుతున్నట్లు కేటీఆర్ పేర్కొన్నారు. కేసీఆర్ తరపున మాట ఇస్తున్నాం. మీ మనువండ్లు, పిల్లలు, భర్తలు ఇంటికి తిరిగి వచ్చే దాకా మేం చూసుకుంటాం. అండగా నిలబడుతాం .ఆందోళన చెందకండి. కోర్టుకు పోయి కొట్లాడుతాం. అర్థం పర్థం లేకుండా భూమిగుంజుకుంటాం అంటే ఊరుకోమని మహిళలు చెబుతున్నారు. జానెడు భూమి కోసం తలలు పగులగొట్టుకుంటాం. కొట్లాడుతాం. మా ప్రాణం పోయినా భూమి ఇవ్వం అని మహిళలు చెబుతున్నారని కేటీఆర్ తెలిపారు. ఇంత మంది

మిగతా 2వ పేజీలో...

# షాతో గవర్నర్ భేటీ!

- కేటీఆర్ అరెస్ట్ పై కీలక నిర్ణయం?
- గేవర్నర్ ఢిల్లీకి వెళ్లడం తెలంగాణలో హాట్ టాపిక్
- కేటీఆర్ సైతం ఢిల్లీకి, అమృత్ స్కీమ్‌పై ఫిర్యాదు



**బ్యూరోచీఫ్ - నీలగిరివార్త :** తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఢిల్లీకి వెళ్లడం తెలంగాణలో హాట్ టాపిక్‌గా మారింది. మరో 4 రోజుల పాటు ఆయన ఢిల్లీలోనే ఉండనున్నట్లు వార్తలు వస్తున్నాయి. కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ షాతో గవర్నర్ భేటీ అయ్యే ఛాన్స్ ఉందని తెలుస్తోంది. ఫార్ములా - ఈ రేసు వ్యవహారంలో కేటీఆర్ విచారణకు తెలంగాణ ఏసీబీ గవర్నర్‌ను అనుమతి కోరింది. ఇందుకు సంబంధించి అమిత్ షాతో గవర్నర్ చర్చించనున్నట్లు ప్రచారం సాగుతోంది. అమిత్ షా ఆదేశాల ప్రకారమేగవర్నర్ నడుచుకుంటారని చర్చసాగుతోంది. మరోపక్క ఈ రోజు

మిగతా 2వ పేజీలో...

# రైతుల ముసుగులో దాడి!

- సరికాదన్న మంత్రి పొంగులేటి
- లగచర్ల సంఘటనపై ప్రభుత్వం సీరియస్
- కలెక్టర్‌పై హత్యా యత్నానికి కుట్రా?
- రైతులను నష్టపర్చాలన్నది మా ఉద్దేశం కాదు
- ఆనాడు మీరు ఖమ్మంలో మిర్చి రైతులకు సంకెళ్లు వేయలేదా?
- సిరిసిల్లలో దళితులకు బేడీలు వేసిన సంగతి మరిచిపోయారా?



**బ్యూరోచీఫ్ - నీలగిరివార్త :** రైతుల ముసుగులో అధికారులపై దాడి చేయడం సరికాదని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. రైతులను నష్టపెట్టాలన్నది ఈ ప్రభుత్వ

మిగతా 2వ పేజీలో...




యస్‌బిఐటితో అవగాహన ఒప్పందం 2లో



సమ్మెకు సిద్ధంకండి 2లో



ఖమ్మంలో విస్తృతంగా వివిసి ట్రస్ట్ సేవలు 2లో

# కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎవరు కూల్చలేరు

## రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

**జహీరాబాద్ - నీలగిరివార్త :** తెలంగాణ రాష్ట్రాన్ని కేసీఆర్ పదేళ్లు పాలించి వందేళ్లు వెనక్కి నెట్టారని రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఘాటు వ్యాఖ్యలు చేశారు. మహారాష్ట్ర ఎన్నికల ప్రచారానికి వెళుతూ గురువారం సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ లో మీడియా సమావేశం నిర్వహించి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రి



కేటీఆర్ పై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదేరి రెండు రోజులు గడవక ముందే కూలిపోతుందని దుమ్మెత్తి పోసుకున్న దుర్మార్గులు గులాబీ నేతలని మండిపడ్డారు. ప్రజా ఆశీర్వాదంతో అధికారంలో వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎవరు కూల్చలేరని తెలిపారు. ఈ సంవత్సరం నెలాఖరు వరకు రైతులకు రైతు భరోసా అందిస్తామని స్పష్టం తెలిపారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను తప్పకుండా నెరవేరుస్తామని స్పష్టం చేశారు. రాష్ట్రంలోని మారుమూల గ్రామాలతో పాటు పట్టణాలలోని రోడ్లను బాగు చేయడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. రోడ్లన్నీ బాగుంటేనే దేశం బాగు పడుతుందని పేర్కొన్నారు. గత పాలకులు దీనిపై దృష్టి పెట్టలేదని ఆరోపించారు. రాష్ట్ర అభివృద్ధిని విస్మరించి కాళేశ్వరం ప్రాజెక్టు, భగీరథ నీటి పథకాల పేరుతో స్నో, పౌడర్ కు ఖర్చు చేశారని ఆరోపించారు. లగచర్ల ఫార్మసిటీ భూసేకరణ రణరంగం వెనక బిఆర్ఎస్ నేతలు ఫోటోలు ఉన్నాయని ఆరోపణలు గుప్పించారు. కలెక్టర్ పై దాడికి యత్నించిన రేపిస్టు సురేష్ తమ పార్టీ నాయకుడని కేటీర్ చెప్పుకోవడం సిగ్గుచేటని అన్నారు. ఒక రౌడీ షీటర్ ఒక కలెక్టర్ స్థాయిపై

మిగతా 2వ పేజీలో...

# మా అప్పులు మీకెందుకు?

- తీరుస్తారా? ఆరుస్తారా? అంటూ గణకులను నిలదీస్తున్న ప్రజలు
- వస్తున్న రైతుబంధే నిలిపినప్పుడు మా భూముల గొడవ మీకెందుకు?
- ఆర్థిక విషయాలు చెప్పటానికి ససేమిరా అంటూ నిరాకరణ
- కాలమ్ నెంబర్ 19 నుంచి అడిగే ప్రశ్నలతో ప్రజలలో ఆగ్రహం



**చెన్నూరి అన్వేషి, బ్యూరోచీఫ్ - నీలగిరివార్త :** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సమగ్ర కుటుంబ సర్వే రెండవ దశ కొనసాగుతుంది. సమగ్ర కుటుంబ సర్వే రెండవ దశలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా ఇళ్ల వద్దకు వెళ్లి గణకులు వివరాలను సేకరిస్తున్న విశయం తెలిసిందే! అయితే సమగ్ర కుటుంబ సర్వేలో అన్ని వివరాలను ఇస్తున్నప్పటికీ ఆస్తులు వివరాలు, అప్పుల వివరాలు ఇవ్వడానికి ప్రజల నుంచి విముఖత వ్యక్తం అవుతుంది.

**మా అప్పు తీరుస్తారా?**

మా ఆస్తులు వివరాలు, మా వార్షికాదాయం లెక్కలు మీకెందుకు అని ప్రజలు సర్వే చేయడానికి వచ్చిన ఎన్యుమరేటర్లను నిలదీస్తున్నారు. మీ కుటుంబానికి అప్పు ఉందా? ఎందుకు అప్పు చేశారు?అప్పు ఎక్కడినుంచి చేశారు? ఇంకా చెల్లించాల్సిన అప్పు ఎంత? ఇటువంటి ప్రశ్నలు అడుగుతుంటే చెప్పడానికి ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. అసలు మా అప్పు గురించి మీకెందుకు ఒకవేళ మాకు ఏదైనా అప్పు ఉంటే అది మీరు తీరుస్తారాఆరుస్తారా?అంటూ నిలదీస్తున్నారు.

**మా భూముల గొడవ మీకెందుకు?**

అనవసరమైన ప్రశ్నలు అడిగి వేధిస్తున్నారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మేము ఎవరి దగ్గర అప్పు తీసుకుంటే మీకెందుకు? అసలు దేనికోసం అప్పు తీసుకున్నామో? ఆ వివరాలు ప్రభుత్వానికి

మిగతా 2వ పేజీలో...

# రేవంత్‌ను ఎలా దించాలో నాకు తెలుసు

- రెచ్చిపోయిన అఘోరీ
- మళ్లీ శంషాబాద్ ఏరియాలో ప్రత్యక్షం?
- మరోసారి రేవంత్ టార్గెట్‌గా వ్యాఖ్యలు
- తొందరలోనే సీఎంకు ఊహించని చిక్కులు
- సనాతనధర్మం కోసం ఎంత వరకైనా వెళ్తా

2లో



# ప్రతి ఒక్కరూ బాల్యాన్ని సంపూర్ణంగా ఆస్వాదించాలి

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- పిల్లలు జంక్ ఫుడ్ మానివేయాలి
- పౌష్టికాహారం మాత్రమే తీసుకోవాలి
- బాలసదనంలో బాలల దినోత్సవంలో కలెక్టర్

2లో





# ప్రతి ఒక్కరూ బాల్యాన్ని సంపూర్ణంగా ఆస్వాదించాలి

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- పిల్లలు జంక్ ఫుడ్ మానివేయాలి
- పౌష్టికాహారం మాత్రమే తీసుకోవాలి
- బాలసదనంలో బాలల దినోత్సవంలో కలెక్టర్

**ఖమ్మంబ్యూరో- నీలగిరివార్త :**
ప్రతి ఒక్కరూ తమ బాల్యాన్ని సంపూర్ణంగా ఆస్వాదిస్తూ, లక్ష్యం నిర్దేశించుకొని మంచిగా చదివి ఉన్నతంగా ఎదగాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. గురువారం కలెక్టర్ బాల సదనంలో నిర్వహించిన బాలల దినోత్సవంలో భాగంగా పండిట్ జవహర్ లాల్ నెహ్రూ చిత్రపటానికి పూల మాలలు వేసి, కేక్ కట్ చేసి, పిల్లలతో సరదాగా గడిపారు. చిన్న పిల్లల సాంస్కృతిక కార్యక్రమాలను ఆసక్తితో తిలకించి, వారిని అభినందించి, బహుమతులను అందజేశారు. పిల్లలందరూ వారి అనుభూతులను వ్యాస రూపంగా వ్రాసిన లేటర్లను అల్బమ్‌గా త–యారు చేసి కలెక్టర్‌కు అందించారు. ఇది నా గొప్ప బహుమతి అని కలెక్టర్ పిల్లలను ప్రశంసించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, భారతదేశ తొలి ప్రధాని పండిట్ జవహర్ లాల్ నెహ్రూకి చిన్న పిల్లలు అంటే చాలా ఇష్టమని, వారి పుట్టిన రోజు నాడు ఆయన జ్ఞాపకార్థం మన దేశంలో బాలల దినోత్సవం నిర్వహిస్తామని అన్నారు. మానవ జీవితంలో బాల్యం చాలా అపూర్వమని, ప్రస్తుత పిల్లల ఆలోచన తీరు చాలా ముందుగా ఉందన్నారు. ప్రపంచంలో కొత్తకొత్త ఆలోచనలు పిల్లల నుంచే వస్తున్నాయని కలెక్టర్ తెలిపారు. పిల్లలు మంచి ఆహారం తీసుకోవాలని, జంక్ ఫుడ్‌కు దూరంగా ఉండాలని, పెద్దల మాటలు వినాలని అన్నారు. పోటీ పరీక్షల్లో మంచి ర్యాంకు సాధిస్తే ఉత్తమ కళాశాలలో చదివేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు జిల్లా యంత్రాంగం తరుపున చేస్తామని కలెక్టర్ తెలిపారు. పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే విద్యార్థులకు అవసరమైన పుస్తకాలు, డైట్, ఆహారం అందించాలని అన్నారు. బాల సదనంలోని పిల్లలకు వైజాగ్ కు ఒక టూర్ ఏర్పాటు చేస్తామని, దీనికి సంబంధించి ప్రణాళిక తయారు చేసుకోవాలన్నారు. బాలల దినోత్సవం నేపథ్యంలో పిల్లలకు అమరన్ సినిమా తీసుకుని వెళ్ళాలని, థియేటర్ కు పిల్లల తరలింపు సమయంలో జాగ్రత్తలు పాటించాలని కలెక్టర్ తెలిపారు. సమావేశంలో జిల్లా సంక్షేమ అధికారి కె.రాంగోపాల్‌రెడ్డి, జిల్లా బాలల సంరక్షణ అధికారిణి విష్ణువందన తదితరులు పాల్గొన్నారు.


మాజీ ఎమ్మెల్యే నల్లల ఓదెలుతో విలేకరులు..


మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ తో విలేకరులు


చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామితో విలేకరులు..

# విరామం ఎరుగని విలేకరుల విన్నపాలు

- సమస్య పరిష్కారానికి కృషి చేస్తా
- ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి
- కడు పేదరికంలో కలం యోధులు

**నీలగిరివార్త - ఆదిలాబాద్ ప్రతినిధి అనిల్ భగత్ :**
మంచిర్యాల జిల్లా చెన్నూరు ఎమ్మెల్యే డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామిని గురువారం మందమర్రి జర్నలిస్టులు సంజీవ్, శ్రీధర్, సంతోష్‌చారి, రాజు, సంజీవ్ కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా జర్నలిస్టులు మాట్లాడుతూ ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ గత 15 ఏళ్ళగా తాము సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం ఆలోచన చేసిన ఇందిరమ్మ ఇళ్లను అందుకోసం అవసరమైన స్థలాన్ని కొందరు జర్నలిస్టులకు కేటాయించాలని కోరినట్లు తెలిపారు. గతంలో పలువురు జర్నలిస్టులు ప్రభుత్వం నుంచి లబ్ధి పొందినట్లు, వారిలో ప్రభుత్వ ఉద్యోగులు ఉన్నట్లు, మరికొందరు వృత్తిని వదిలేసుకొని బ్రతుకుదేరువు బాటలో వెళ్లినట్లు అందుకు సంబంధించిన సుమారు 40 మంది పేర్ల తో కూడిన పత్రాన్ని పలుమార్లు ప్రజాప్రతినిధులకు అందించి నట్లు తెలిపారు. ఎమ్మెల్యే వివేక్ స్పందిస్తూ జర్నలిస్టుల సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు.

**కడు పేదరికంలో కలం యోధులు..**
ప్రపంచ అగ్ర దేశాల్లో ఆమెలో ఉన్న స్పై డిటెన్షన్ లా వంటి చట్టాల మాదిరిగానే కోల్ బెల్ట్ ప్రాంతాన్ని అసాంఘిక శక్తులు శాసించడం మరి ముఖ్యంగా కలం యోధులను సాక్షాధారాలు లేకుండా కబళించడం దశాబ్దాలుగా ఆనవాయితీగా వస్తున్న విష సంస్కృతి. మాజీ ఎమ్మెల్యే, మాజీ ప్రభుత్వ విప్ నల్లాల ఓదెలు 2009 నుండి 2018 వరకు ఎంతోమందికి అండగా ఉంటూ రావడం అందులోనూ స్వతహాగా ఓదెలు మాజీ జర్నలిస్ట్ కావడంతో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని అనేకమంది జర్నలిస్టులకు అండగా నిలిచిన సందర్భాలు లేకపోలేదు. 2018 నుండి 2023 వరకు మాజీ ఎమ్మెల్యే మాజీ విప్ బాల్క సుమన్ చెన్నూరు నుండీ రాష్ట్ర రాజకీయాల్లో క్రియాశీలక పాత్ర పోషించడం అత్యధిక నిధులను తేవడంతో కాంట్రాక్టర్లు కోటీశ్వరులుగా అవతరించడం తెలిసిందే.
సుమన్ మెయిన్ స్ట్రీమ్ మీడియాతో పాటుగా నాలుగు లేదా ఐదు పత్రికలకు తప్ప ఎవ్వరికీ ఊహించని ప్రాధాన్యత ఇవ్వకుండా నడుచుకున్నారు. సోషల్ మీడియా వేదికగా చేసుకొని ముందుకు సాగటం ధనవంతులు, అనర్హులైన జర్నలిస్టులను ఆస్తుల్లో అపార కుబేరులగా చేయడం నిరుపేద జర్నలిస్టుల నిర్మూలనకు పాటుపడ్డారు. జర్నలిస్టులకు సహాయకరంగా ఆర్థిక రుణం, ఇంటి స్థలం వంటి అనేక పంచవర్ష ప్రకటనలు చేస్తూ సుమన్ నియోజకవర్గం నుండి నిష్క్రమించారు. ప్రస్తుతం నిరుపేద జర్నలిస్టుల జీవన మనుగడ ప్రశ్నార్థకంగా మారిన నేపథ్యంలో అరని ఆకలితో ఆశయ సాధనలో అవిరైపోతున్న అక్షరాలు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామికి విన్నపాల వినతిపత్రాలు అందజేయడం జరుగుతుంది.

# రేవంత్‌ను ఎలా దించాలో తెలుసు !

- రెచ్చిపోయిన అఘోరీ
- మళ్లీ శంషాబాద్‌లో ప్రత్యక్షం?
- మరోసారి రేవంత్ టార్గెట్‌గా వ్యాఖ్యలు
- తొందరలోనే ముఖ్యమంత్రికి ఊహించని చిక్కులు
- సనాతనధర్మం కోసం ఎంత వరకైనా వెళ్తానంటున్న అఘోరీ

**బ్యూరోచీఫ్ - నీలగిరివార్త :**
తెలంగాణ రాష్ట్రంలోఎప్పుడైతే ముత్యాలమ్మ గుడి ధ్వంసం ఘటన చోటు చేసుకుందో అక్కడ అఘోరీ వచ్చింది. అంతే కాకుండా ముత్యాలమ్మ ఆలయం వద్దకు వెళ్లి ప్రత్యేకమైన పూజలు చేసింది. తెలంగాణలో వరుసగా ఆలయాలపై దాడులు జరుగుతున్నాయని తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దేశంలో సనాతన ధర్మం కోసం ఎంత వరకైనా వెళ్తానని అఘోరీ మాత చెప్పుకొచ్చారు. ఇటీవల ఏపీలో అఘోరీ మాత శ్రీకాళ హస్తి, విజయవాడ ఇంద్ర కీలాద్రి వంటి అనేక ఆలయాల్ని దర్శించుకున్నారు అదే విధంగా శ్రీకాళహస్తిలో సూసైడ్‌కు కూడా యత్నించారు. మరోవైపు సనాతన ధర్మంకోసం ఇటీవల ఏపీలో పోరాడుతున్న పవన్ కళ్యాణ్ ను లేడీ అఘోరీ మాత వెళ్లి కలుస్తుందని కూడా వార్తలు వచ్చాయి. అయితే లేడీ అఘోరీ మళ్లీ తెలంగాణలో శంషాబాద్ కు చేరుకున్నారు. అక్కడ నవగ్రహాదేవాలయం, పోచమ్మ ఆలయాల దగ్గరకు వెళ్లినట్లు తెలుస్తోంది. అంతే కాకుండాఇటీవల తెలంగాణలో వరుసగా ఆలయాలు ధ్వంసం అవ్వడంపై కూడా అఘోరీ కీలక వ్యాఖ్యలు చేశారు. సీఎం రేవంత్ కు ఈ ఘటనలన్నీ తెలిసే జరుగుతున్నాయని తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ఒక సీఎంగా గొడవల్ని, విగ్రహాల ధ్వంసాలను ఆపే పొజిషన్ లో ఉండి రేవంత్ వీటిని పట్టించుకోవడంలేదని



కూడా అఘోరీ మండిపడినట్లు తెలుస్తోంది. తనపై లేనీ పోని అభాండాలు వేస్తున్నారని, రాజకీయాలు అంటగడుతున్నారని అన్నారు. మరో వైపు లేడీ అఘోరీ మాత్రం ఒక షాకింగ్ విషయం చెప్పినట్లు తెలుస్తోంది. సీఎం రేవంత్ రెడ్డి తొందరలోనే అనుకొని విధంగా చిక్కుల్లొ పడబోతున్నారన్నారు. అంతే కాకుండా ఆయన దీన్ని ఎదుర్కొనేందుకు చాలా ఇబ్బందులు పడుతారన్నారు. కొంత మంది తనను ఫెక్ అఘోరీ అంటున్నారని, అలాంటి వాళ్లను తాను పట్టించుకొనని, నాకు విల్లా ఉందని ఆరోపణలు చేస్తున్నారని ఈ ఆరోపణల్ని ప్రభుత్వంకు దమ్ముంటే నిరూపించాలని కూడా లేడీ అఘోరీ సవాల్ విసిరారు. ఇదిలా ఉండగా ప్రస్తుతం లేడీ అఘోరీ మాత్రం మన దేవుళ్లను, అమ్మాయిల్ని, మహిళల్ని కాపాడుకోవాలని కూడా అందరికి పిలుపు నిచ్చినట్లు తెలుస్తోంది. తనపైనిఘా పెట్టడం కాదని గుళ్లపై, మహిళలపైదాడులు జరగకుండా నిఘా పెంచాలని కూడా అఘోరీ ఇన్ డైరెక్ట్ గా సవాల్ విసిరినట్లు తెలుస్తోంది. తన సనాతన ధర్మం జోలికి లేదా ఆడవాళ్ల జోలికి వెళ్లేవారిని, అత్యాచారాలకు పాల్పడే వారికి కఠినమైన పనిష్మెంట్ ఉంటుందని కూడా లేడీ అఘోరీ అన్నారు.

# రైతుల ముసుగులో దాడి!

మొదటిపేజీ తరువాయి..
ఉద్దేశం కాదని,వారి సమస్యల్ని సమస్యలను వినడానికి, పరిష్కరించడానికి ఈ ప్రభుత్వం ఎప్పుడూ సిద్ధంగానే ఉంటుందని చెప్పారు. లగచర్ల సంఘటను ప్రభుత్వం సీరియస్ గా తీసుకుందన్నారు. ఈ రోజు అధికారులపై దాడి జరిగినట్లు గానే రేపు రాజకీయ నాయకులపైనా, ప్రజలపైనా జరిగితే ప్రభుత్వం చూస్తూ ఊరుకుంటుం దా? అని ప్రశ్నించారు. ఎవరిపైనా దాడి జరిగినా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని స్పష్టం చేశారు.

**జిల్లా కలెక్టర్‌పై హత్యాయత్నానికి కుట్ర**
జిల్లా ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్‌గా ఉన్న కలెక్టర్‌పైనే హత్యాయత్నం చేయడానికి కుట్ర పన్నారని మంత్రి పొంగులేటి అన్నారు. అధికారుల మీద దాడి అనేది మన మీద మనం దాడి చేసుకున్నట్లే అని అన్నారు. కుట్ర పూరితంగా అధికారులను రైతులకు దూరం చేసే ప్రయత్నం కొంతమంది చేస్తున్నారని ఆరోపించారు. గులాబీ గూండాల కుట్రరైతుల ముసుగులో కొంతమంది గులాబీ గూండాలు శాంతి భద్రతలకు విఘాతం కలిగించే ప్రయత్నం చేస్తున్నారని మంత్రి పొంగులేటి అన్నారు.గులాబీ గూండాల కుట్రల్ని రైతాంగం అర్థం చేసుకోవాలని కోరారు. ప్రజలను కాపాడుకున్నట్లే, అధికారులను కాపాడుకోలేకపోతే పని చేయడానికి ఏ అధికారి ముందుకొస్తారు? అని ప్రశ్నించారు. బీఆర్ ఎస్ ప్రభుత్వం అధికారం వెలగబెట్టిననాడు ఇదే పద్దతి చేశారా? అని నిలదీశారు.

**ఆనాడు మీరు చేసిందేమిటి?**
ఆనాడు మీరు చేసిందేమిటి? ఏం తప్పుచేశారని ఆనాడు ఖమ్మంలో మిర్చి రైతులకు సంకెళ్లు వేసి జైల్లో పెట్టారని పొంగులేటి ప్రశ్నించారు. మల్లన్నసాగర్ లో రైతులను దేశద్రోహులుగా చిత్రీకరించారని గుర్తు చేశారు. పిల్లా,పాపా,ముసలి అనే తేడా లేకుండా రాత్రికి రాత్రి వారిని అరెస్ట్ చేసి సంకెళ్లు వేసిన సంగతి మరిచారా? అని నిలదీశారు. ఎగిసి ఎగిసి పడుతున్న కేటీఆర్ నియోజకవర్గం సిరిసిల్లలో దళితులకు బేడీలు వేసిన సంగతి మరిచిపోయారా? అని అంటూ లగచర్లలో ఆ పరిస్థితి లేదు కదా? అని చెప్పారు.

# ఖమ్మంలో విస్తృతంగా వివిసి ట్రస్ట్ సేవలు

**ఖమ్మంబ్యూరో - నీలగిరివార్త :** ఖమ్మం నగరంలో గురువారం వంకాయలపాటి వెంకట రమణప్రసాద్ 61వ జయంతిని పురస్కరించుకొని వివిసి గ్రూప్, వివిసి ట్రస్ట్ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమములు నిర్వహించారు. ముందుగా వివిసి గార్డెన్‌లో వెంకటరమణప్రసాద్ చిత్రపటానికి పూలమాలలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. సుమారు 60 మంది వరకు వివిసి ఉద్యోగులు , వివిసి రాజా ఫ్యామిలీ మెంబర్స్ ఖమ్మం గవర్నమెంట్ హాస్పిటల్ బ్లడ్ నిధి కి బ్లడ్ డొనేట్ చేయడం జరిగినది . ఈ సందర్భంగా వివిసి గ్రూప్ ఉద్యోగులందరికీ వివిసి గార్డెన్ లో భోజన ఏర్పాట్లు ఘనంగా చేయడం జరిగినది . ఈ సమదర్భంగా వివిసి మరియు వివిసి ట్రస్ట్ అధినేత శ్రీ వంకాయలపాటి వెంకట రాజేంద్ర ప్రసాద్ ( వివిసి రాజా ) మాట్లాడుతూ మా అన్న అయిన వెంకటరమణప్రసాద్ జయంతి ని ప్రతిసంవత్సరం మా వివిసి మరియు విఆర్‌ఏ ఉద్యోగుల సమక్షంలో జరుపుకొనుట మాకు ఎంతో ఆనందదాయకమని అన్నారు . రమణప్రసాద్ కూడా నిరంతరం ఉద్యోగులతో కలసి మెలసి ఉండేవారనీ , ఉద్యోగులను కుటుంబ సభ్యులుగా భావించే వారనీ అన్నారు . మా అన్న కుమారులు అయిన శ్రీ వికాస్ చౌదరి %ఽ% విక్రమాదిత్యలు తండ్రికి తగ్గ తనయులు గా బిజినెస్ రంగం లో రాణిస్తూ , తండ్రికి తగ్గ తనయులు గా నిరూపిస్తున్నారని అన్నారు . వారి ఇద్దరికీ నా అసిస్సులు , అండదండలు ఎల్లప్పుడు ఉంటాయని అన్నారు . ఈ సందర్భంగా రమణప్రసాద్ జయంతి ని ప్రతి సంవత్సరం లాగే ఈ 61 వ జయంతికి కూడా ఖమ్మం లో చివరి క్షణంలో పార్థివదేహాన్ని ఇంటికి తీసుకెళ్ళడానికి ఇబ్బంది పడుతున్న ప్రజల కోసం మా వివిసి ట్రస్ట్ ద్వారా ఉచిత సేవ కొరకు మన ఖమ్మం గవర్నమెంట్ హిస్పిటల్ కి సుమారు ఐదు లక్షల విలువైన ఒక మార్చురీ వాహనం ను ఫొరనెక్స్ విభాగం



హెచ్‌ఓడి శ్రీ రాథోడ్ కి అందచేశారు . మరియు నిరుపేద కుటుంబాలకు 10,000 విలువ చేసే నూతన వస్త్రాలు వివిసి డైరెక్టర్స్ వీరేన్ చౌదరి , వికాస్ చౌదరి , విక్రమాదిత్య చేతుల మీదుగా అందచేయటం జరిగినది . అలాగే ఖమ్మం శివారు చినతండా మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఒకటి నుండి ఐదు వరకు చదువుతున్న విద్యార్థులందరికి %=ం%.15000 విలువ చేసే స్కూల్ బాగ్స్ , పుస్తకాలు , పలకలు , పెన్నులు , బలపాలు మొదలగునవి అందజేశారు . ఈ సమదర్భంగా వివిసి ట్రస్ట్ చైర్మన్ శ్రీ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతు ఈ రోజు స్కూల్ పిల్లలు రేపటి భవిష్యత్తుకు మార్గదర్శులు అని అన్నారు . ఈ రోజు నుండి మా వివిసి ట్రస్ట్ ఈ స్కూల్ ని దత్తత తీసుకుంటుంది అని అన్నారు . ఈ నేల 25 వ తారీఖు కల్ల ఈ ప్రాథమిక పాటశాల పిల్లలందరికి ఉచితంగా ప్రతి విద్యార్థికి రెండు జతల యూనిఫాం లు కుట్టి ఇస్తామని , మరల 25వ తారీఖున మళ్ళా వచ్చి మీతో కలసి క్లాస్ లో కూర్చుంటానని పిల్లలతో అన్నారు . ఈ కార్యక్రమములో వీవీసీ గ్రూప్ డైరెక్టర్లు శ్రీ వికాస్ చౌదరి , వీరేన్ చౌదరి , విక్రమాదిత్య , వివిసి ట్రస్ట్ ద్రౌపతి వంకాయలపాటి వారి కుటుంబ సభ్యులు , స్కూల్ హెడ్ మాస్టర్ రామచంద్రయ్య తదితరులు పాల్గొన్నారు .



# సింగరేణి భవన్‌లో నాణ్యత వారోత్సవాలు

**నీలగిరివార్త -ఆదిలాబాద్ ప్రతినిధి అనిల్ భగత్ :**
నాణ్యతకు సింగరేణి చిరునామాగా మారాలని బొగ్గు నాణ్యత వారోత్సవాల్లో డైరెక్టర్ పి అండ్ పి జి.వెంకటేశ్వరరెడ్డి, జీఎం కోఆర్డినేషన్ ఎస్టి.ఎం. సుభానీలు పిలుపునిచ్చారు. హైదరాబాద్ లోని సింగరేణి భవన్ వేదికగా గురువారం జరిగిన బొగ్గు నాణ్యత వారోత్సవాలో భాగంగా క్వాలిటీ పతాకాన్ని ఆవిష్కరించి మాట్లాడారు. నేటి ఆధునిక పోటీ మార్కెట్లో నాణ్యమైన సేవలు అందించే సంస్థలకు మాత్రమే మంచి గుర్తింపు సంస్థల మనుగడ ఉంటుందని జి.వెంకటేశ్వరరెడ్డి స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో నాణ్యతకు సింగరేణిని చిరునామాగా తీర్చిదిద్దే బాధ్యత ప్రతీ ఒక్క ఉద్యోగిపై ఉందని అన్నారు. మనం ఉత్పత్తి చేస్తున్న బొగ్గులో నాణ్యత లోపిస్తే కోట్ల రూపాయల నష్టం వాటిల్లే ప్రమాదం ఉందన్నారు. వినియోగదారులను కోల్పోతామని, అందుకే నాణ్యత విషయంలో ప్రతీ ఒక్కరూ దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందని అన్నారు. అనంతరం జనరల్ మేనేజర్ కో ఆర్డినేషన్ ఎస్టి.ఎం.సుభానీ మాట్లాడుతూ నాణ్యత ఆవశ్యకత పై ప్రతీ ఒక్కరిలో అవగాహన కల్పించడానికి నాణ్యతా వారోత్సవాలను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. కేవలం బొగ్గు ఉత్పత్తే కాకుండా సంస్థలో పనిచేసే ప్రతీ ఉద్యోగి తన వృత్తి జీవితంలో నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ పనిచేయాలని సూచించారు. అనంతరం ఉద్యోగులతో నాణ్యత ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో జీఎం సేఫ్టీ చింతల శ్రీనివాస్, జీఎం సివిల్ సూర్యనారాయణ పాల్గొన్నారు.

## యస్‌బిఐటితో బహుళజాతి సంస్థ హనీవెల్ అవగాహన ఒప్పందం

**ఖమ్మంబ్యూరో - నీలగిరివార్త :**
ప్రముఖ అంతర్జాతీయ సంస్థ హనీవెల్ తో తమ కళాశాల అవగాహనా ఒప్పందం కుదుర్చుకున్నట్లు కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ తెలియజేసారు. హైదరాబాదులో గురువారం ఐ.సి.టి. అకాడమీ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన బ్రిడ్జ్ సదస్సులో ఈ మేరకు ఒప్పంద ప్రతాన్ని అందుకున్నారు. ఈ యమ్.ఒ.యు. ద్వారా అత్యాధినిక కోర్సుల పై తమ విద్యార్థులకు శిక్షణను అందిస్తారని వారు తెలిపారు. తమిళనాడుకు చెందిన ఐ.సి.టి. అకాడమీ ఆధ్వర్యంలో ప్రతి ఏటా నిర్వహించే బ్రిడ్జ సదస్సుకు బహుళజాతి కంపెనీలు, రాష్ట్రానికి చెందిన వివిధ అనుబంధ కళాశాలలు సంయుక్తంగా పాల్గొంటాయని, ప్రతిభ కనబరచిన కళాశాలలకు అందించే సెంటర్ ఆఫ్ ఎక్సెన్స్‌ను తమ కళాశాల అందుకున్నట్లు కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా. జి. ధాత్రి తెలిపారు. హనీవెల్ స్టూడెంట్ యమపవర్మెంట్ ప్రోగామ్ లో భాగంగా అడ్వాన్డ్ ఐటి స్కిల్స్ శిక్షణే ధ్యేయంగా నిర్వహించే ఈ కార్యక్రమంలో ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్, జనరేటివ్ ఏ.ఐ., క్లౌడ్ కంప్యూటింగ్ వంటి



అత్యాధునిక కోర్సులపై అవగాహనా కల్పిస్తామని తెలిపారు. తమిళనాడు ఐటి మంత్రి పళనివేళ్ త్యాగరాజన్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ప్రతిష్టాత్మకమైన సెంటర్ ఆఫ్ ఎక్సెన్స్ అందుకోవటం తమ కళాశాలకు గర్వకారణమని కళాశాల ప్రిన్సిపల్ డా.జి. రాజ్ కుమార్ తెలిపారు. రానున్న రోజులలో ఐ.సి.టి. అకాడమీ మరియు హనీవెల్ వారి సహకారంతో జరిగే శిక్షణా కార్యక్రమాల వల్ల తమ విద్యార్థులు బహుళజాతి కంపెనీల ప్లేస్మెంట్కు సిద్ధపడతారని వారు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో ఐ.సి.టి. అకాడమీ అడిషినల్ ఛీఫ్ సెక్రటరీ కుమార్ జయంత్, సి.ఇ.ఒ. వి. శ్రీకాంత్, స్టేట్ హెడ్ గోపాల్, రిలేషన్ షిప్ మేనేజర్ షేక్ గౌస్ పాషా తదితరులు పాల్గొన్నారు.

# సమ్మెకు సిద్ధంకండి : బ్రహ్మాచారి

**భద్రాచలం - నీలగిరివార్త :**
గిరిజన కార్మికుల గత ఏడు రోజులుగా ఆకలి కేక పేరిట ఐటీడీఏ ఎదుట రిలే నిరాహార దీక్షలు చేస–్తున్నప్పటికీ ప్రభుత్వంగాని జిల్లాలోని ఎమ్మెల్యేలు గానీ ఏమాత్రం స్పందించడం లేదని కాబట్టి కార్మికులందరూ నిరవధిక సమ్మెకు సిద్ధం కావాలని జిల్లా అధ్యక్షులు కె బ్రహ్మాచారి పిలుపునిచ్చారు. గురువారం ఏడవ రోజు దీక్షలో పాల్గొని మాట్లాడుతూ ఆకలిబాదలు తీర్చండి లేదంటే సమ్మె చేస్తామని పియంహెచ్చ్ హాస్టల్ వర్కర్స్ నోటీస్ఇచ్చి దీక్షలుచేస్తున్నప్పటికి ప్రభుత్వం స్పందించకపోవడం బాధ్యతారాహిత్యంగా పేర్కొన్నారు. జిల్లాలో ఉన్న నలుగురు గిరిజన ఎమ్మెల్యేలకు గాను ముగ్గురు గిరిజన ఎమ్మెల్యేలకు వినతి పత్రాలు అందజేశామని వారు సైతం సమస్యపై అంటి ముట్టనట్టు వ్యవహరిస్తున్నారని



సిఐటి యు విమర్శించింది. పోరాటాన్ని ఉధృతం చేయాలని నిర్ణయించింది. అందుకే సమ్మెకు అన్ని మండలాల్లో ప్రజాసంఘాలను, రాజకీయ పార్టీలను కలిసి మద్దతు కూడగట్టాలని నిర్ణయించింది. ఈ కార్యక్రమం లో సిఐటియు నాయకులు నాగరాజుతోపాటు దీక్షల్లోహాస్టల్ వర్కర్స్ యూనియన్ నాయకులు ,జయ, తిరుపతమ్మ, రాజ్యలక్ష్మి, శ్రీను, సుభద్ర, కుమారి, వీరి, భద్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

# షాతో గవర్నర్ భేటీ!

మొదటిపేజీ తరువాయి..
గవర్నర్ ఢిల్లీ నుంచి రానున్నట్లు ప్రచారం సాగుతోంది.ఆయన ఢిల్లీ నుంచి వచ్చిన వెంటనే కేటీఆర్ విచారణపై నిర్ణయం ప్రకటించే అవకాశం ఉందని తెలుస్తోంది. దీంతో గవర్నర్ అమిత్ షా భేటీపై తీవ్ర ఉత్కంఠ నెలకొంది.

**కేటీఆర్ సైతం ఢిల్లీకి..**
మొన్న కేటీఆర్ సైతం ఢిల్లీకి వెళ్లారు. అమృత్ స్కీమ్ పై ఫిర్యాదు చేసేందుకు వెళ్లానని ఆయన వెల్లడించారు. కానీ కేంద్ర పెద్దలను కలిసి కేసు నుంచి బయటపడేందుకే కేటీఆర్ ఢిల్లీ టూర్ అని కాంగ్రెస్ నేతలు ఆరోపిస్తున్నారు. కేటీఆర్ అరెస్టుకు గవర్నర్ అనుమతి ఇవ్వకుండా మరే నిర్ణయం తీసుకున్నా బీజేపీ, బీఆర్ఎస్ కుమ్మక్కే ఇందుకు కారణమన్న ప్రచారం చేసేందుకు కాంగ్రెస్ సిద్ధం అవుతోంది.

## కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎవరు కూల్చలేరు

మొదటిపేజీ తరువాయి..
దాడి చేయటం అమానుషం అని వ్యాఖ్యానించారు. ఆ దాడికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవటం జరుగుతుందని తెలిపారు. పార్లమెంట్ ఎన్నికలు రావడం దాని తర్వాత మహారాష్ట్ర ఎన్నికలు ఉన్నందున కేంద్ర మంత్రి అందులో బిజీ ఉన్నందున రీజినల్ అవుటర్ రింగ్ కు శంకుస్థా పన జాప్యం జరిగిందని మహారాష్ట్ర ఎన్నికలు జరిగిన వెంటనే ప్రధాని మోదీని ఆహ్వానించి సీఎం రేవంత్ రెడ్డి లతో కలిసి దానికి శంకుస్థాపన చేయనున్నామని తెలిపారు. జహీరాబాద్‌లో అధునాతన మోడల్ ప్రభుత్వ అతిథి గృహం నిర్మిస్తామని హామీచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా దెబ్బతిన్న అన్ని రహదారులకు మరమ్మతులు పూర్తి చేయిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో జడ్చేర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి, సెట్విన్ చైర్మన్ గిరిధర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ సీనియర్ నాయకుడు ఉజ్వల్ రెడ్డి, సీడీసీ చైర్మన్ మహమ్మద్ అబ్దుల్ ముబీన్, రామలింగారెడ్డి, భాస్కర్ రెడ్డి, నర్సింహారెడ్డి, హర్షద్ పటేల్, ఇమామ్ పటేల్ పాల్గొన్నారు.

## రేవంత్ భూదాహం.. రైతన్నకు ద్రోహం..

మొదటిపేజీ తరువాయి..
ఆవేదనను రాజకీయ కుట్రగా చిత్రీకరించి, భూములు గుంజుకునే కుట్ర చేస్తోంది ప్రభుత్వం. కచ్చితంగా న్యాయ పోరాటం చేసి అడ్డుకుంటాం. పూర్తి స్థాయిలో అండగా ఉంటాం. న్యాయం చేసే ప్రయత్నం చేస్తాం.లగచర్లలో అరెస్టు అయిన వారికి చిత్రహింసలు పెడుతున్నారు. నడవలేని, మాట్లాడలేని పరిస్థితిలో ఉన్నారు. జాతీయ, రాష్ట్ర మానవ హక్కుల కమిషన్‌ను కోరుతున్నాను. ఈ ఘటనను సుమోటోగా తీసుకుని వెంటనే విచారణ చేయండి. జాతీయ మానవ హక్కుల కమీషన్ కు ఫిర్యాదు చేయాలని మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణ ను కోరుతున్నాను. పౌర, గిరిజన, మహిళ సంఘాలు కూడా ఈ దురాగతాలపై, కిరాతక చర్యలపై స్పందించాలి. రాజకీయ రంగు పులిమి ఇంత మంది గొంతు కోసే ప్రయత్నం చేస్తున్నది కాంగ్రెస్ ప్రభుత్వం. భూములు లాక్కొనే ప్రయత్నం చేస్తున్నది. దుర్మార్గపు ప్రభుత్వాన్ని ఎదు–ర్కోవాల్సిన పరిస్థితి ఉందని కేటీఆర్ స్పష్టం చేశారు.

## మా అప్పులు మీకెందుకు?

మొదటిపేజీ తరువాయి..
ఎందుకు? అంటూ ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇల్లు ఎన్ని గజాల్లో ఉంటే ఏం చేస్తారు? ఇల్లు లేకపోతే ఏమిస్తారు? అసలు ధరణి పాస్ బుక్ నెంబర్ మేము ఎందుకు చెప్పాలి? మా బ్యాంకు ఖాతాల వివరాలు మీకెందుకు? ఇలా ఇండ్లకు వెళ్లిన ఎన్యుమరేటర్ లను నిలదీస్తున్నారు. ఏ వివరాలు చెబితే ఏ పథకాలకు కోత పెడతారో? అని ప్రజలు భయపడుతున్నారు. ఇక రేషన్ కార్డులు రద్దు చేస్తారా అని అనుమానాలను కూడా కొందరు వ్యక్తం చేస్తున్నారు. చాలామంది ఆర్థిక వివరాలను చెప్పడానికి నిరాకరిస్తున్నారు.

**కాలమ్ నెంబర్ 19 నుంచి అడిగే ప్రశ్నలతో ప్రజలలో ఆగ్రహం**
మొత్తం రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ప్రశ్నావళి లో మొత్తం 75 ప్రశ్నలు ఉండగా అందులో 56 ప్రధాన ప్రశ్నలు 19 ఉప ప్రశ్నలు ఉన్నాయి. మొదటి విభాగంలో కుటుంబ, యజమాని కుటుంబ సభ్యుల వ్యక్తిగత వివరాలు ఉన్నాయి. అయితే కాలమ్ నెంబర్ 19 నుంచి అడుగుతున్న ప్రశ్నలు మాత్రం ప్రజలకు ఇబ్బందికరంగా మారే పరిస్థితి నెలకొన్న నేపథ్యం. ఏది ఏమైనా ప్రజలలో అనేక అనుమానాల మధ్య సర్వేలో ఇస్తున్న వివరాలు పూర్తిగా నిజమైనవే అని నమ్మడానికి లేదు అని అభిప్రాయం వ్యక్తం అవుతుంది.



## వేములవాడ ఆలయ అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యం

**ఆలయ మాస్టర్ ప్లాన్‌ను సమీక్షించిన మంత్రి కొండా సురేఖ**

**నీలగిరివార్త - వేములవాడ ప్రతినిధి :**
చారిత్రాత్మకమైన వేములవాడ ఆలయాన్ని భవిష్యత్తు తరాల కోసం పరిరక్షించే మరియు అభివృద్ధి చేసే ప్రయత్నంలో తెలంగాణ దేవాదాయ అటవీ మరియు పర్యావరణ శాఖ మంత్రి హైదరాబాద్ లోని సచివాలయంలో కొండా సురేఖ నేతృత్వంలో గురువారం విస్తృత సమీక్షా సమావేశం జరిగింది. సమీక్షా సమావేశంలో బీసీ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ఎండోమెంట్ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్ తదితరులు పాల్గొన్నారు.

Printec, Published and Owned by GUNTOJU VISHNUMURTHY, Printed at V.M PRINTERS Plot.no.108, shivashakar colony, kuntloor (vill) Abdulapurmet(md) Dist. Rangareddy Telangana, Published at V.M PUBLCATIONS Plot.no.108 shivashakar colony, kuntloor (vill) Abdullapurmet(md), Dist.Rangareddy, Telangana state pin : 501505. Editor : GUNTOJU VISHNUMURTHY, RNI NO. APTEL/31957/2009, cell no.9676549223

NEELAGIRI VARTHA TELUGU DAILY neelagirivartha@gmail.com

# నీలగిరి వార్త

తెలుగు దిన పత్రిక

మన కోసం మన వార్త





## సామాజిక ఆరోగ్య కేంద్రం ల్యాబ్ ను తనిఖీ చేసిన అధికారులు



పెద్ద దోర్నాల  నీలగిరి వార్త నవంబర్ 14.

ప్రకాశం జిల్లా, దోర్నాల మండలం, దోర్నాల్లోని సామాజిక ఆరోగ్య కేంద్రం లోని ల్యాబ్ ను మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ సి.హెచ్. రమేష్ బాబు, మలేరియా సూపర్వైజర్ కందుల. ఇజ్రాయేలు గురువారము ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ల్యాబ్ నందు ఉన్న రిజిస్టర్లను పరిశీలించారు. కీటక జనిత, వ్యాధుల గురించి, సూచనలు సలహాలు ఇచ్చారు. ల్యాబ్ లో చార్జెస్ మెయింటెయి న్, గురించి, సూచనలు సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ల్యాబ్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు

### ఎంపీడీవో నాసర్ రెడ్డి, ఎంఈఓ మస్తాన్ నాయక్



పెద్ద దోర్నాల  నీలగిరి వార్తనవంబర్ 14.

మండల కేంద్రమైన, పెద్దదోర్నాల్లో 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల జాతీయ జెండాను ఎంపీడీవో నాసర్ రెడ్డి, ఎంఈఓ. మస్తాన్ నాయక్, ప్రధానోపాధ్యాయుడు ఎస్.వి. నారాయణరెడ్డి లు జాతీయ జెండాను ఆవిష్కరించి జవహర్ లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు, గ్రంథాలయ వారోత్సవాలను గురువారం ప్రారంభించారు. ఎంపీడీవో.నాసర్ రెడ్డి, ఎం. ఈ.ఓ.బి.మస్తాన్ నాయక్ లు మాట్లాడుతూ ఈనెల14 నుండి20వ తేదీ వరకు గ్రంధాల య వారోత్సవాలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. గ్రంథాలు విజ్ఞాన భాండాగారాలని అన్నారు. విద్యార్థులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. గ్రంథాలయంలో మంచి పుస్తకాలు దొరుకుతాయని వాటిని ద్వారా విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలన్నారు. గంథ పాలకుడు దొండపాటి. వెంకట సుబ్బారెడ్డి మాట్లాడుతూ గ్రంధాల య వారోత్సవాల సందర్భంగా పుస్తక ప్రదర్శన, గ్రంథాలయ ఉద్యమానికి తోడ్పాటు అందించిన ప్రముఖుల సంస్కరణ కార్యక్రమాలు, కవి సమ్మేళనాలు,సెమినార్లు, విద్యార్థులకు,చిన్నారులకు చిత్రలేఖన, వ్యాసరచన, వకృత్వం, క్విజ్, క్రీడల పోటీలు, ప్రతిరోజు వివిధ అంశాలతో ప్రత్యేక కార్యక్రమాలు వరుసగా నిర్వహించబడునని అన్నారు. జాతీయ గ్రంథాలయ వారోత్సవాల కు ప్రభుత్వ అధికారులు, ప్రజా సంఘాల నాయకులు, సామాజిక సేవా కార్యకర్తలు,విద్యార్థిని విద్యార్థులు,ఉపాధ్యాయులు, ప్రతి ఒక్కరూ పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని దొండపాటి.వెంకట సుబ్బారెడ్డి కోరారు.

## మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి మర్యాదపూర్వకముగా కలిసిన వైసిపి, రాష్ట్ర అధికార ప్రతినిధి తాటిపర్తి చంద్రశేఖర్, వెన్న వెంకీ రెడ్డి



పెద్ద దోర్నాల  నీలగిరి వార్త  నవంబర్ 14.

తాడేపల్లి లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి వై.యస్ జగన్మోహన్ రెడ్డి నీ ఎర్రగొండపాలెం శాసనసభ్యులు, వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి తాటిపర్తి. చంద్రశేఖర్ ఆధ్వర్యంలో మర్యాదపూర్వకముగా కలిసి దోర్నాల మండలం, రామచంద్ర కోట గ్రామానికి చెందిన వైసీపీ నాయకులు వెన్న.వెంకీ రెడ్డి. కలిసి శాలువలతో ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు.

## చెంచు గిరిజనులకు ఇల్లు లేని చెంచులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలి, పాత ఇళ్ల బదులు కొత్త ఇల్లు నిర్మాణం చేపట్టాలి

### సిపిఐ ఎంఎల్ జిల్లా నాయకులు వై. ఆశీర్వాదం ప్రభుత్వాన్ని కోరడమైనది.





పెద్ద దోర్నాల  నీలగిరి వార్త నవంబర్ 14.

ఆదివాసి చెంచు గిరిజనులకు ఇల్లు లేని వారికి ఇళ్ల స్థలాన్ని కేటాయించాలని, పాత ఇండ్ల బదులు కొత్త ఇళ్ల నిర్మాణం చేపట్టాలని, సిపిఐ ఎంఎల్ జిల్లా నాయకులు వై.ఆశీర్వాదం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని కోరడమైనది. చెంచు గిరిజను లు నివాసముంటున్న ఇల్లు, పాత ఇల్లు కావడంతో పనుకు మడుగు చెంచుగూడెం లో కొన్నిచోట్ల కూలిపోయాయి, పాత ఇండ్ల బదులు కొత్త ఇళ్ల నిర్మాణం చేపట్టాలని ప్రభుత్వాన్ని వై.ఆశీర్వాదం ఒక ప్రకటనలో గురువారం తెలిపారు. చెంచు గిరిజనులు కొంతమంది పూరి గుడిసెలో నివాసం ఉంటున్నారు, వర్షం వచ్చినప్పుడు గుడిసెలో ఉన్న వస్తువులన్నీ తడిసిపోతున్నాయని చెంచులు వాపోయారని ఆశీర్వాదం తెలిపారు. ఈ కార్యక్రమంలో కొమరం భీమ్ ఆదివాసి చెంచు గిరిజన సంక్షేమ సంఘం నాయకులు వీరయ్య, కే. వెంకటేశం, భ్రమరాంబ,మల్లమ్మ,వీరమ్మ, కన్న గంగయ్య, వీరన్న తదితరులు ఉన్నారు.

## దేశం మరువని దార్శనికుడు “ నెహ్రూ “ : వలపర్ల మోషేబాబు

**నేటి బాలలే రేపటి భవిష్యత్తు అని నమ్మిన నెహ్రూ : షేక్ అబ్దుల్ ఖలీల్**

**నెహ్రూ 11 సార్లు నోబెల్ బహుమతికి నామినేట్ : రువ్వల శ్రీనివాసులు**

**నెహ్రూ 3,259 రోజులు జైలులో : షేక్ ఖాసింసా**

**నెహ్రూ దేశాభివృద్ధిలో ‘ దిక్సూచి ‘ : మహిళానేత పోలు మరియమ్మ**

**కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్న పలువురు..**

బ్యూరో ఇంచార్జీ (కంచర్ల నాగేశ్వరరావు గౌడ్) : నీలగిరి వార్త





భారతదేశంలో ప్రతి సంవత్సరం నవంబర్ 14 న జరుపుకునే బాలల దినోత్సవానికి ప్రత్యేక ప్రాముఖ్యత ఉంది,ఎందుకంటే దేశ మొదటి ప్రధానమంత్రి పండిట్ జవహర్లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా జరుపుకుంటారు.తన రాజకీయ పరాక్రమానికి అతీతంగా, “చాచా నెహ్రూ” అని ముద్దుగా పిలుచుకునే మొదటి ప్రధానమంత్రి, పిల్లల పట్ల ఆయనకున్న ప్రగాఢ ప్రేమ మరియు వారి హక్కులు మరియు విద్య కోసం ఆయన అచంచలమైన వాదన కారణంగా ఈ మనోహరమైన బిరుదును పొందారు.గురువారం నాడు “ ఎర్రగొండపాలెం “ పట్టణంలో గల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో భారతదేశ మొదటి ప్రధానమంత్రి “ పండిట్ జవహర్లాల్ నెహ్రూ “ జయంతి వేడుకలను మండల కన్వీనర్ “ షేక్ ఖాసింసా “ నేతృత్వంలో ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర పీసీసీ సభ్యులు “ వలపర్ల మోషేబాబు “ మరియు కాంగ్రెస్ పార్టీ ప్రకాశంజిల్లా ప్రధాన కార్యదర్శి “ షేక్ అబ్దుల్ ఖలీల్ “ లు పాల్గొన్నారు. ముందుగా “ పండిట్ జవహర్లాల్ నెహ్రూ “ చిత్రపటానికి కాంగ్రెస్ నేతలంతా పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.తదుపరి చిన్నారులతో కేక్ కట్ చేసి పిల్లలకు, కాంగ్రెస్ నేతలకు పంచి పెట్టడం జరిగింది.అనంతరం ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో సభాధ్యక్షులు మండల కన్వీనర్ “ షేక్ ఖాసింసా “ మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్య పోరాటంలో పండిట్ జవహర్లాల్ నెహ్రూ తొమ్మిది సార్లు జైలుకు వెళ్లారు.3,259 రోజులు జైలులో ఉన్నారు.1927లో సంపూర్ణ జాతీయ స్వాతంత్ర్యాన్ని ప్రతిపాదించిన మొదటి వ్యక్తి నెహ్రూ కావడం విశేషం.ఇండియన్ సివిల్ సర్వీస్ తో సహ బ్రిటీష్ సామ్రాజ్యంతో భారతీయుల అన్ని సంబంధాలను తెంచుకుంటున్నట్లు ఆయన ప్రకటించడం అప్పట్లో పెను సంచలనం కలిగించింది అంటూ ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు.అనంతరం ముఖ్యఅతిథి “ వలపర్ల మోషేబాబు “ మాట్లాడుతూ భారతదేశ తొలి ప్రధానిగా, రాజనీతిజ్ఞుడుగా దేశ అభివృద్ధికి పునాదివేసిన దేశం మరువని దార్శనికుడు పండిట్ జవహర్ లాల్ నెహ్రూ అని ఆయన కొనియాడారు. తదుపరి మరో ముఖ్య అతిథి “ షేక్ అబ్దుల్ ఖలీల్ “మాట్లాడుతూ బ్రిటిష్ పాలకుల కబంధ హస్తాల నుంచి విముక్తి కలిగిన భారతదేశ తొలి ప్రధానిగా దేశాన్ని అన్ని రంగాల్లో మహోజ్వల ప్రగతి సాధించేలా పాలన కొనసాగించారన్నారు. పంచవర్ష ప్రణాళికలను రూపొందించి ఆధునిక భారతం అభివృద్ధిలో దూసుకుపోయే విధంగా కృషి చేశారని కొనియాడారు.నేటి బాలలే రేపటి భవిష్యత్తు అని నమ్మిన నెహ్రూను చిన్నారులంతా ముద్దుగా చాచా నెహ్రూ అని సంబోధిస్తారని ఆ మహానేత జన్మదినాన్ని బాలల దినోత్సవంగా జరుపుకుంటున్నామని తెలిపారు. అనంతరం మరో ముఖ్య అతిథి “ రువ్వల శ్రీనివాసులు “ మాట్లాడుతూ నెహ్రూ 11 సార్లు నోబెల్ బహుమతికి నామినేట్ అయినా ఆయనకు ఆ పురస్కారం దక్కకపోవడం గమనార్హం.శాంతి నోబెల్ కోసం నెహ్రూ నామినేట్ అయ్యారు అంటూ ఆయన ప్రసంగించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకురాలు “ పోలు మరియమ్మ “ మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజల అభివృద్ధికి కృషి చేసి,పరిశ్రమలు, ప్రాజెక్టులని ర్మాణాలు చేపట్టిన తొలి ప్రధాని దివంగత పండిత్ జవహర్లాల్ నెహ్రూ భారతదేశానికి దిక్సూచి లాంటివారని ఆమె కొనియాడారు. చివరగా వ్యవసాయ రైతుల సంక్షేమ సంఘం క్రియాశీలక ఉద్యమ నాయకులు “ గోగంటి ప్రభాకరరెడ్డి “ మాట్లాడుతూ జవహర్లాల్ నెహ్రూ జయంతి భారతదేశం యొక్క అత్యంత గౌరవనీయమైన నాయకులలో ఒకరి జీవితం,వారసత్వం మరియు ఆదర్శాలను జరుపుకునే రోజుగా భావించాలన్నారు.భారతదేశంలో పిల్లల అభివృద్ధి,విద్య మరియు శాస్త్రీయ పురోగతిలో నెహ్రు గొప్ప పాత్ర పోషించారన్ని ఆయన పేర్కొన్నారు. సమావేశం ముగింపులో నూతనంగా కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్న గోగంటి ప్రభాకర రెడ్డి,గార్లపాటి ఏసు మరియమ్మ, గార్లపాటి తిరుమలయ్య,మేంద్రగుత్తి శకుంతల,పోలా.అమల లకు మండల కన్వీనర్ షేక్ ఖాసింసా మరియు ముఖ్య అతిథులతో పార్టీ కండువాలు వేసి సాగౌరవంగా పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది.ఈ కార్యక్రమానికి బూసారపు సత్యనారాయణ గౌడ్,పి.మహేష్ ,ఆశోక్ రెడ్డి,సుభానీ,కాంగ్రెస్ పార్టీ నాయకులు,అభిమానులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బట్టు విద్యాసంస్థల నందు ఘనంగా బాలల దినోత్సవం



పెద్ద దోర్నాల  నీలగిరి వార్త నవంబర్ 14.



మండల కేంద్రమైన పెద్ద దోర్నాల్లోని బట్టు విద్యాసంస్థ చైర్మన్ బట్టు.రమణారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా బాలల దినోత్సవం గురువారం జరిగింది. అనంతరం నెహ్రు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా విద్యా సంస్థ చైర్మన్ బట్టు.రమణారెడ్డి మాట్లాడుతూ భారత్ దేశంలో ప్రతి సంవత్సరము నవంబర్ 14వ తేదీన బాల దినోత్సవానికి ప్రత్యేక ప్రాముఖ్యత ఉందన్నారు. భారత దేశ మొట్టమొదటి ప్రధానమంత్రి పండిత్ జవహర్ లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా జరుపుకుంటున్నామన్నారు. చాచా నెహ్రూ అనే ముద్దుగా పిలుసుకొనే మొదటి ప్రధానమంత్రి, పిల్లల పట్ల ఆయనకున్న ప్రగాఢ ప్రేమ, అన్నారు.దేశ స్వాతంత్ర పోరాటంలో పండిత్ జవహర్ లాల్ నెహ్రూ జయంతి వేడుకలను జరుపుకుంటున్నామన్నారు. 1927 సంపూర్ణ జాతీయ స్వాతంత్రాన్ని ప్రతిపాదించిన మొదటి వ్యక్తి నెహ్రూ అన్నారు. ఇండియన్ సివిల్ సర్వీస్ తో సహ బ్రిటిష్ సామ్రాజ్యం తో భారతీయుల అన్ని సంబంధాలను తెంచుకుంటున్నట్లు ఆయన ప్రకటిం చడం అప్పట్లో,పెను సంచలనం కలిగించింది అన్నారు. నేటి బాలలే రేపటి భవిష్యత్ అని నమ్మిన నెహ్రును చిన్నారులంతా ముద్దుగా చాచా నెహ్రూ అని పిలిచేవారు అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యా సంస్థసిబ్బంది,విద్యార్థిని విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయిలో విశ్వకర్మ లీడర్ అవార్డు సాధించిన అందోజు శంకరాచారి



నీలగిరి వార్త  హైదరాబాద్





వివిధ రంగాలలో విశిష్ట కృషి, సాధన చేసిన వ్యక్తులకు ఇచ్చే విశ్వకర్మ లీడర్ అవార్డు ఈ సంవత్సరం మునుగోడు నియోజకవర్గం బీ ఆర్ ఎస్ నాయకులు అండోజు శంకరా చారి అందుకున్నారు. జాతీయ స్థాయిలో విశ్వకర్మ నాలెడ్జ్ సెంటర్ వారు ఇచ్చే ఈ అవార్డు బుధవారం దేశ రాజధాని ఢిల్లీ తెలంగాణ భవన్ లో అంబేద్కర్ ఆడిటోరియం లో జరిగింది. 17 రాష్ట్రాలకు చెందిన విశ్వకర్మ లు దాదాపు 46 మందికి ఈ పురస్కారాలను అందజేశారు. ముఖ్య అతిధులుగా మాజీ స్పీకర్, శాసన మండలి ప్రతిపక్ష నాయకుడు సిరికొండ మధుసూదన చారి, మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్, నాగర్కర్నూల్ ఎంపీ మల్లు రవి, జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారి, బీసీ కులాల జేఏసీ చైర్మన్ కుందారం గణేష్ చారి, విశ్వకర్మ నాలెడ్జ్ సెంటర్ చైర్మన్ విశ్వనాదుల పుష్పగిరి, మనుమయ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కృష్ణమా చారి ఈ పురస్కారాలను గ్రహీతలకు అందజేశారు.

ఈ సందర్భంగా శంకరా చారి మాట్లాడుతూ విశ్వకర్మ లు రాజకీయంగా ఎదగవలసిన అవసరం ఉందని అన్నారు. మునుగోడు ఉపఎన్నికలో డా. %=ా% ప్రవీణ్ కుమార్ గారు నాకు సీటు ఇవ్వడం తెలిసిన దేశంలోని ప్రతీ విశ్వకర్మ గర్వపడ్డారన్నారు. తన ప్రచారం కోసం రాష్ట్రం నలుమూలల నుండి వచ్చిన విశ్వకర్మలకు ఈ వేదిక ద్వారా మరొక్కసారి కృతజ్ఞతలు తెలిపారు. మన పంచకులాలు ఐక్యంగా పోరాడి రాజకీయ వాటా సాధించాలని పిలునిచ్చారు. తెలంగాణ లో ఇప్పుడు జరుగుతున్న కుల గణనలో వృత్తి ప్రకారం కాకుండా కులం పేరులో విశ్వకర్మలుగా పేర్కొనవలేనని అన్నారు. రాజకీయాలు అంటే డబ్బే ముఖ్యం కాదని అవగాహనతో ప్రజల సమస్యలపై పోరాడి నాయకుడు కావాలన్నారు. రానున్న స్థానిక ఎన్నికలలో మన జాతి బిడ్డలు పెద్దఎత్తున పోటీ చేయాల ని అన్నారు. తెలంగాణ లో విశ్వకర్మ ల ఉన్నతికి పోరాటం చేస్తున్న నాయకులను అభినందిస్తూ సాధించాల్సింది ఇంకా ఉన్నదని అన్నారు.ఈ వేడుకలో సర్దార్ వల్లభాయ్ పటేల్ ( స్టాచ్యు ఆఫ్ యూనిటీ) విగ్రహా నిర్మాణ కర్త, అయోధ్య శ్రీ రామ పాదుకలు, యాదాద్రి ఆలయ ఘంటికలు తయారుచేసిన విశ్వకర్మ, %ణ=ణూ% శాస్త్రవేత్త, క్యాన్సర్ వైద్య నిపుణులు, ఇంకా పలు రంగాలలో సేవలందించిన విశిష్టులకు అవార్డులను అందజేశారు.

# ధరూర్ జాతరకు పాదయాత్రగా వెళ్తున్న భక్తులకు అన్నదాన కార్యక్రమం




**జహీరాబాద్ నీలగిరి వార్త 14:**
102 వ ధరూర్ జాతరకు పాదయాత్రగా వెళ్తున్న భక్తులకు కోహీర్ మండలం మనియార్ పల్లి గ్రామ సమీపము నందు జనతా గ్యారేజ్ వారి ఆధ్వర్యంలో భోజనంతో పాటు పండ్లు, వాటర్ బాటిల్లు పంపిణీ చేసి జనతా గ్యారేజ్ వారు భక్తిని చెట్టుకున్నారు. ఈ కార్యక్రమం లో జనతా గ్యారేజ్ జహీరాబాద్ టీం సభ్యులు బండి మోహన్, ఫీచేరాగడి మాజీ సర్పంచ్ జె.రవి కిరణ్, ఎర్రోళ్ల శివప్ప, ఉగ్గెల్లి మధు, సంతోష్, మనియార్ పల్లి మాజీ సర్పంచ్ వెంకటరామిరెడ్డి, నవీన్, ప్రసాద్, కుమార్, ఏసు, సంజు తదితరులు పాల్గొన్నారు.

# ఆహ్వానం



**ఎల్బీనగర్ నీలగిరి వార్త (నవంబర్ 14):**

కర్మన్ ఘాట్ హనుమాన్ దేవాలయ కార్యనిర్వాహణ అధికారిణి లావణ్య గురువారం ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిశారు. కార్తీక పౌర్ణమిని పురస్కరించుకొని దేవాలయంలో శుక్రవారం ఉదయం నుంచి జరగనున్న ప్రత్యేక పూజా కార్యక్రమాలకు హాజరుకావాలని ఆహ్వాన పత్రాన్ని అందజేశారు.ఆలయ మాజీ ధర్మ కర్త చాతిరి మధుసాగర్, ఆలయ అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

# మధ్యాహ్నం భోజన డైట్ చార్జీలు పెంచాలని ఎంఈఓ కి వినతి పత్రం



**ఇల్లందు,నీలగిరి వార్త ప్రతినిధి, నవంబర్ 14:**
భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ఇల్లందు మండల కమిటీ ఆధ్వర్యంలో విద్యార్థులతో కలిసి ఇల్లందు మండల విద్యాశాఖ అధికారి స్వామి కి గురువారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ ఫ్ ఐ జిల్లా అధ్యక్షులు బయ్య అభిమన్యు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో పెరిగిన ధరలకు అనుకూలంగా ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు మధ్యాహ్న భోజనానికి సంబంధించిన మీడ్డే మిల్స్ చార్జీల ను పెంచాలన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు సరైన మౌలిక సదుపాయాలు లేక తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని విద్యార్థుల గదులలో ఫ్యాన్సు, ట్యూబ్ లైట్ కూడా సరిగా లేవన్నారు. అంతేకాకుండా మధ్యాహ్నం పూట భోజనం చేశాక త్రాగునీరు కూడా లేని పరిస్థితి మన తెలంగాణ రాష్ట్రంలో ఉంది అన్నారు. అంతేకాకుండా వాష్రూమ్స్ మరుగుదొడ్లు కూడా సరిగా లేవన్నారు. రాష్ట్రంలో కొన్ని ప్రభుత్వ పాఠశాలల భవనాలు శిథిల వ్యవస్థకు చేరాయి అన్నారు. విద్యార్థులు భయభ్రాంతులతో ఎప్పుడు కులుతాయో అని భయపడుతూ చదువుకుంటున్నారన్నారు. రాష్ట్రంలో విద్యారంగా సమస్యలను తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పట్టించుకోవడం లేదన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి తెలంగాణ రాష్ట్రంలో సంవత్సరం దగ్గరికి వస్తున్న కూడా తెలంగాణ రాష్ట్రానికి విద్యశాఖ మంత్రి లేకపోవడం సిగ్గుచేటు అన్నారు. ఇప్పటికైనా అధికారులు ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో ఉన్నటువంటి విద్యారంగ సమస్యల పైన స్పందించి విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలన్నారు లేదంటే రాష్ట్ర వ్యాప్తంగా తీవ్రమైన ఆందోళనలు ఉంటాయని ఈ సందర్భంగా వారు ప్రభుత్వాన్ని అధికారులను హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు అరుణ్, అభిషేక్, లెనిన్, ఉదయ్, రాహుల్, వంశీ, మధు, పవన్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# లగచర్ల ఫార్మా పై రాజకీయం తగదు

ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి నవంబర్ 14 : ఇటీవల లగచర్లలో ఫార్మా పరిశ్రమకు సంబంధించి రాజకీయాలు తగదని అధికార పార్టీ, ప్రధాన ప్రతిపక్ష పార్టీలు రైతులను పావులుగా చేసుకొని సమస్యను జఠిలం చేయడం మంచిది కాదని ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ప్రజా సంఘాల ఐక్యవేదిక జిల్లా కన్వీనర్ బానోతు బద్రు నాయక్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అధికార ప్రతిపక్ష పార్టీలు ఫార్మా అంశం ను ఘర్షణాత్మక రూపంలో తీసుకొని పోవడం ఎవరికి మంచిది కాదని , ఈ విషయంలో రైతులు బలి పశువులుగా మారే ప్రమాదముందని ఆందోళన వ్యక్తం చేశారు. అధికారులపై దాడి పాల్పడటం ఏ మాత్రం సమంజసం కాదని , పార్టీలు కూడా ఈ విషయాన్ని మరింత విషమ సమస్యగా మారే వాతావరణాన్ని సృష్టించడానికి ప్రయత్నాలు చేస్తున్నట్లు కనిపిస్తుందని ఆరోపించారు. అఖిలపక్ష పార్టీలు , రైతులు , ప్రజాసంఘాల బాధ్యులు , స్థానిక ప్రజా ప్రతినిధులు ఇలా అందరి ఏకాభిప్రాయం తో ఫార్మా పై ఒక నిర్ణయం తీసుకోవాలని హితవు పలికారు. ఇటీవల కాలంలో ప్రతి చిన్న అంశంలో రాజకీయాలు చేయడం సాధారణంగా మారిందని ఇలాంటి వైఖరి విడనాడాలని సూచించారు. ఇప్పటికైనా సమస్యను రాజకీయం చేయడం గాని , మరిన్ని దాడులకు అవకాశం కల్పించడం సరి కాదన్నారు.

# ధారూర్ జాతరకు ప్రత్యేక బస్సులు నడపాలని కోరిన పాస్టర్లు

**జహీరాబాద్ నీలగిరి వార్త 14:**
వికారాబాద్ జిల్లా ధారూర్ లో ప్రతి సంవత్సరం నవంబర్ మాసంలో మెథడిస్ట్ ప్రార్థన కూడికలు (జాతర ) నిర్వహించుకోవడం జరుగుతుంది. ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సారి నవంబర్ 12 మంగళవారం నుండి 17 నవంబర్ ఆదివారం వరకు జాతర ఉంటుంది. కావున జాతరకు తెలంగాణ రాష్ట్రంలో నుండే కాక కర్ణాటక, మహారాష్ట్ర నుండి అత్యధిక సంఖ్యలో ప్రజలు రావడం జరుగుతుందని, మన జహీరాబాద్ ప్రాంతం నుండి కూడా అనేక భక్తులు జాతరకు వెళుతుంటారు. కావున జాతరకు వెళ్లే భక్తుల సౌకర్యార్థం ధారూర్ క్రైస్తవ జాతరకు ప్రత్యేక బస్సులు నడపాలని స్థానిక పాస్టర్లు జహీరాబాద్ ఆర్టీసీ డిపో మేనేజర్ జాకీర్ హుస్సేన్ ను కోరి వినతి పత్రం సమర్పించారు. డిపో మేనేజర్ జాఖీర్ హుస్సేన్ సానుకూలంగా స్పందించి శుక్రవారం 15 వ తేదీ నుండి ఆదివారం 17 వరకు ప్రత్యేక సర్వీసు బస్సులు నడుపుతామని తెలిపారు. అదేవిధంగా రైల్వేశాఖ ఈ



జాతరకు ప్రత్యేకంగా బీదర్ నుండి జహీరాబాద్ మీదుగా ప్రత్యేకమైన రైళ్లు కూడా ఏర్పాటు చేశారని సమాచారం. ఈ కార్యక్రమంలో రెవరెండ్ పాస్టర్ ఇజ్రాయేల్, రెవరెండ్ పాస్టర్ సామ్యూల్, రెవరెండ్ పాస్టర్ రవి, రెవరెండ్ పాస్టర్ అరుణ్ కుమార్, రెవరెండ్ పాస్టర్ విజయ్ చందర్ పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్మికుల సమ్మె ప్రారంభం....

- పీఫ్, ఈ ఎస్ ఐ వెంటనే జమ, పీఫ్ విత్ డ్రా సమస్యను పరిష్కరించాలని డిమాండ్
- చర్చలు జరిపిన మున్సిపల్ కమిషనర్, అధికారులు
- వాగ్వివాదం, చర్చలు విఫలం
- సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.మహిపాల్





**జహీరాబాద్ నీలగిరి వార్త 14:**
జహీరాబాద్ మున్సిపల్ కాంట్రాక్టు కార్మికుల పెండింగ్ లో పీఫ్, ఈ ఎస్ ఐ జమచేయాలని, పీఫ్ విత్ డ్రా సమస్యపై ఆందోళన నిర్వహించిన పరిష్కరించకుండా, డబ్బుల్ని జమ చేయకుండా నిర్లక్షంగా వ్యవహరించడం సరైనది కాదని, అందుకే సమ్మె చేయడం జరుగుతుందని, తక్షణమే పెండింగ్లో ఉన్న పీఫ్, ఈ ఎస్ ఐ డబ్బులు జమ చేయాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.మహిపాల్ అన్నారు. గురువారం సమ్మె ప్రారంభించిన సందర్భంగా మహిపాల్ మాట్లాడుతూ తక్షణమే సమస్యను పరిష్కారం చేయాలని, లేనియెడల ఈ ఉద్యమాన్ని ఉదృతం చేస్తామని హెచ్చరించారు. సమ్మె టెంట్ వద్దకు వచ్చి కమిషనర్, ఇతర అధికారులు సమస్య పరిష్కరిస్తాం సమ్మె విరమించాలని కోరగా, వెంటనే పీఫ్, ఈ ఎస్ ఐ జమచేయాలని, విత్ డ్రా సమస్యను పరిష్కారం చెయ్యాలని, జీతాలు ఇవ్వాలనీ 15 రోజులుగా ఆందోళన జరుగుతున్నా ఎందుకు పట్టించుకోలేదని, పై సమస్యలను పరిష్కరిస్తే సమ్మె విరమిస్తామని తెలియజేశారు. మున్సిపల్ కమీషనర్, అధికారులతో వాగ్వాదం జరిగి చర్చలు విఫలం అయ్యాయి. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సీఐటీయూ యూనియన్ నాయకులు కామయ్య, శ్రీనివాస్, యశోద, చంటి, నాగమ్మ పాల్గొన్నారు.

# ప్రజా ఆశీర్వాదంతో అధికారంలో వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎవరు కూల్చలేరు...

**రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి**





**జహీరాబాద్ నీలగిరి వార్త 14:**
తెలంగాణ రాష్ట్రాన్ని కేసీఆర్ పదేళ్లు పాలించి వందేళ్లు వెనక్కి నెట్టారని రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఘాటు వ్యాఖ్యలు చేశారు. మహారాష్ట్ర ఎన్నికల ప్రచారానికి వెళుతూ గురువారం సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ లో మీడియా సమావేశం నిర్వహించి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రి కేటీఆర్ పై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదేరి రెండు రోజులు గడవక ముందే కూలిపోతుందని దుమ్మెత్తి పోసుకున్న దుర్మార్గులు గులాబీ నేతలని మండిపడ్డారు. ప్రజా ఆశీర్వాదంతో అధికారంలో వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎవరు కూల్చలేరని తెలిపారు. ఈ సంవత్సరం నెలాఖరు వరకు రైతులకు రైతు భరోసా అందిస్తామని స్పష్టం తెలిపారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను తప్పకుండా నెరవేరుస్తామని స్పష్టం చేశారు. రాష్ట్రంలోని మారుమూల గ్రామాలతో పాటు పట్టణాలలోని రోడ్లను బాగు చేయడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. రోడ్లన్నీ బాగుంటేనే దేశం బాగు పడుతుందని పేర్కొన్నారు. గత పాలకులు దీనిపై దృష్టి పెట్టలేదని ఆరోపించారు. రాష్ట్ర అభివృద్ధిని విస్మరించి కాళేశ్వరం ప్రాజెక్టు, భగీరథ నీటి పథకాల పేరుతో స్నో, పౌడర్ కు ఖర్చు చేశారని ఆరోపించారు. లగచర్ల ఫార్మసిటీ భూసేకరణ రణరంగం వెనక బిఆర్ఎస్ నేతలు ఫోటోలు ఉన్నాయని ఆరోపణలు గుప్పించారు. కలెక్టర్ పై దాడికి యత్నించిన రేపిస్టు సురేష్ తమ పార్టీ నాయకుడని కేటీర్ చెప్పుకోవడం సిగ్గుచేటని అన్నారు. ఒక రౌడీ షీటర్ ఒక కలెక్టర్ స్థాయి పై దాడి చేయటం అమానుషం అని వ్యాఖ్యనించారు. ఆ దాడికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవటం జరుగుతుందని తెలిపారు. పార్లమెంట్ ఎన్నికలు రావడం దాని తర్వాత మహారాష్ట్ర ఎన్నికలు ఉన్నందున కేంద్ర మంత్రి అందులో బిజీ ఉన్నందున రీజినల్ అవుటర్ రింగ్ కు శంకుస్థాపన జాప్యం జరిగిందని మహారాష్ట్ర ఎన్నికలు జరిగిన వెంటనే ప్రధాని మోదీ ని ఆహ్వానించి సీఎం రేవంత్ రెడ్డి లతో కలిసి దానికి శంకుస్థాపన చేయనున్నామని తెలిపారు. జహీరాబాద్ లో అధునాతన మోడల్ ప్రభుత్వ అతిథి గృహం నిర్మిస్తామని హామీచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా దెబ్బతిన్న అన్ని రహదారులకు మరమ్మత్తులు పూర్తి చేయిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో జడ్చేర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి, సెట్విన్ చైర్మన్ గిరిధర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ సీనియర్ నాయకుడు ఉజ్వల్ రెడ్డి, సీడీసీ చైర్మన్ మహమ్మద్ అబ్దుల్ ముబీన్, రామలింగారెడ్డి, భాస్కర్ రెడ్డి, నర్సింహారెడ్డి, హర్షద్ పటేల్, ఇమామ్ పటేల్, తదితరులు పాల్గొన్నారు.

# లబ్దిదారులకు సియం సహాయ నిధి చెక్కులు పంపిణీ



**జహీరాబాద్ నీలగిరి వార్త 14:**
జహీరాబాద్ నియోజకవర్గం లోని వివిధ గ్రామాల బాధితులకు మాజీ మంత్రి జహీరాబాద్ ఇన్ చార్జి డాక్టర్ ఏ.చంద్రశేఖర్ ద్వారా మంజూరు అయిన చెక్కులను జహీరాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ చెంద్రశేఖర్ కార్యాలయంలో భాదితులుకు అయా మండాలల అధ్యక్షులు సియం సహాయ నిధి చేక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ ఏ.చంద్రశేఖర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి కృషితో అవసరమైన సమయంలో అనేక కుటుంబాలకు ఆసరాగా సియం సహాయ నిధి నిలిస్తున్నదని అన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు నర్సింహులు, రేహనబేగం, వందన మాణిక్, జగదీశ్వరీ, దేవాయ్య , రమాదేవి లకు మూడు లక్షల మూప్పై వేల రూపాయలు (3,30,000-/) విలువ గల చేక్కలు అందజేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, మాజీ మంత్రి జహీరాబాద్ ఇన్ చార్జి డాక్టర్ ఏ.చంద్రశేఖర్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, మక్సుద్, రామలింగారెడ్డి, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బొగ్గు నాణ్యత వారోత్సవాలు-2024 ను ప్రారంభించిన ఓయస్డి వి.కృష్ణయ్య




**ఇల్లందు, నీలగిరి వార్త ప్రతినిధి, నవంబర్ 14: :**
సింగరేణి జియం కార్యాలయంలో గురువారం బొగ్గు నాణ్యత వారోత్సవాలను ఏరియా ఓయస్డి వి.కృష్ణయ్య నాణ్యత పతాకాన్ని ఆవిష్కరించి ప్రారంభి0చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణి సంస్థ బొగ్గు ఉత్పత్తి రవాణా, అన్ని రంగాలలో కొత్త రికార్డులు సృష్టిస్తూ ముందుకు సాగుతుందని, దక్షిణ భారతదేశంలోనే అగ్రగామి బొగ్గు ఉత్పత్తి సంస్థ అయిన మన సింగరేణి దేశంలోని వివిధ సంస్థలకు ముఖ్యంగా విద్యుత్ ఉత్పత్తి సంస్థలకు నాణ్యమైన బొగ్గును గత 134 సంవత్సరాలుగా సరఫరా చేస్తూ మన దేశ ఆర్థిక ప్రగతిలో సుస్థిర స్థానం సంపాదించుకున్నదని,అయితే ప్రస్తుత పోటీ మార్కెట్లో ఇతర బొగ్గు సంస్థలకు దీటుగా సింగరేణి సంస్థ కూడా తన బొగ్గు నాణ్యత ప్రమాణాలను మరింతగా పెంచుకోవాల్సిన అవసరం ఎంతో ఉందని,ఏ సంస్థకైనా దాని మనుగడను, పురోభివృద్ధి ఆ సంస్థ ఉత్పత్తి,ఉత్పాదకతలతో పాటు ఉత్పత్తి అయిన వస్తూ నాణ్యత పై ఆధారపడి ఉంటుందని తెలిపారు. అదేవిధంగా నాణ్యమైన బొగ్గు ఉత్పత్తికి ప్రతి సింగరేణియుడు తన వంతు కృషి చేయవలసిన అవసరం ఎంతైనా ఉందని, నాణ్యమైన బొగ్గును సరఫరా చేయడం మన వినియోగదారుల పట్ల మన కర్తవంగా భావించాలని,అప్పుడే మనకు మన వినియోదారుల సంపూర్ణ విశ్వాసాన్ని పొందడం సాధ్యమవుతుందని విషయాన్ని మనం గ్రహించాలని అంతే కాకుండా నాణ్యమైన బొగ్గు సరఫరా ద్వారా తక్కువ ధరకే విద్యుత్ ఉత్పాదక సాధ్యమై తద్వాల వినియోగదారులకు ఆర్థిక భారం తగ్గి లబ్ధి చేకూరుతుందని తెలిపారు. అదేవిధంగా బొగ్గు నాణ్యత వారోత్సవాల సందర్భంగా ఇల్లందు ఏరియాలోని జె కె ఉపరితల గని నందు, కోయాగుడెం ఉపరితల గని నందు బొగ్గు నాణ్యత వారోత్సవాలు ప్రారంభించి అందరు అధికారులు, ఉద్యోగులచే నాణ్యత ప్రమాణ ప్రతిజ్ఞ చేయించారు.
ఈకార్యక్రమంలో యస్వోటు బొల్లం వెంకటేశ్వర్లు, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ రామస్వామి, ఏరియా ఇంజనీర్ నరసింహారాజు, డిజియం(సివిల్) రవి కుమార్, డిజియం (సర్వే) బాలాజీ నాయుడు, ఏరియా బొగ్గు నాణ్యతాధికారి రామదాసు,పర్యావరణ అధికారి ధనుంజయ రెడ్డి, జేకే ఓసి మేనేజర్ పులి పూర్ణ చందర్, శివ ప్రసాద్,ఇతర అధికారులు మధుబాబు, అంజి రెడ్డి, దిలీప్ కుమార్, మహేష్, సుధాకర్ అధికారుల సంఘం తరుపున నాగేశ్వరరావు, గుర్తింపు సంఘం పిట్ కార్యదర్శి లచ్చిరం, ప్రాతినిధ్య సంఘం ఉపాధ్యక్షులు వెంకటేశ్వర్లు, ఇతర అధికారులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యారంగ సమస్యలపై సీఎం దృష్టి పెట్టాలి

**పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ లకు ఫీజురీ నెంబర్స్ మెంట్ లకు నిధులు మంజూరు చేయాలి**

**ఖమ్మంలో యూనివర్సిటీ ఏర్పాటు చేయాలి**

**పిడిఎస్యు రాష్ట్ర అధ్యక్షులు ఎస్ నాగేశ్వరరావు**

**ఖమ్మం,నీలగిరి వార్త ప్రతినిధి నవంబర్ 14:**
రాష్ట్రంలో విద్యార్థులు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారని విద్యారంగంలో ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టి సారించాలని జార్జి రెడ్డి పిడిఎస్ యు రాష్ట్ర అధ్యక్షులు ఎస్ నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి సుమంత్ లు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో తాము రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనకు సిద్ధమవుతామని హెచ్చరించారు. జార్జిరెడ్డి పి.డి.ఎస్.యూ ఖమ్మం జిల్లా స్థాయి నిర్మాణ జనరల్ బాడి సమావేశం స్థానిక ఎస్.ఆర్.ఎండ్. బి. జి.ఎన్. ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆడిటోరియంలో గురువారం నిర్వహించారు. ఈ సమావేశానికి వారు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి రత్నాలు జార్జ్ రెడ్డి,జంపాల చంద్రశేఖర్ ప్రసాద్ లాంటి విద్యార్థి అమరవీరుల స్ఫూర్తితో ప్రభుత్వ విద్యా రంగ బలోపేతం కోసం విద్యార్థి లోకం ఉద్యమించాలని పిలుపునిచ్చారు. తెలంగాణ నూతన ప్రభుత్వంలో
ఖమ్మం జిల్లా నుండి ముగ్గురు మంత్రులు ప్రాతినిధ్యం వహిస్తున్నప్పటికీ ఖమ్మం జిల్లాలో ప్రభుత్వ యూనివర్సిటీ పై ఒక్క అడుగు కూడా ముందుకు వేయకపోవడం బాధాకరమని అన్నారు . తక్షణమే జిల్లాలో ప్రభుత్వ యూనివర్సిటీ ఏర్పాటుకి చొరవ తీసుకోవాలని డిమాండ్ చేశారు. మరోవైపు రాష్ట్రంలో విద్యార్థులు స్కాలర్షిప్ లు, రియంబర్స్ మెంట్ లు కోట్ల రూపాయలలో పెండింగ్ లో ఉన్నాయని, దీని వలన విద్యార్థులకు తీవ్ర అన్యాయం జరుగుతున్నదని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి తక్షణమే విద్యా రంగ




సమస్యల పరిష్కారానికి చొరవ తీసుకోవాలనన్నారు. లేనియెడల విద్యార్థి పోరాటాలను తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు.
జార్జి రెడ్డి పి.డి.ఎస్.యూ నూతన జిల్లా కమిటీ
జిల్లా అధ్యక్షులుగా మందా సురేష్
సమావేశం అనంతరం పిడిఎస్యు జిల్లా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా మందా సురేష్, ఉపాధ్యక్షులుగా ఎం.సురేష్, జిల్లా ప్రధాన కార్యదర్శిగా, బి. ప్రభుదేవా, జిల్లా సహాయ కార్యదర్శి సి. ఏచ్. అజయ్ లతో పాటు 9 మంది కమిటీ సభ్యులతో నూతన జిల్లా కమిటీ నీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎన్.సుమంత్ ప్రతిపాదించారు. సభకు హాజరైన ప్రతినిధులు ఏకగ్రీవంగా నూతన కమిటీని ఎన్నుకున్నారు. నూతన కమిటీతో జార్జి రెడ్డి పి డి ఎస్ యూ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎస్.నాగేశ్వర రావు ప్రమాణం స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా నూతన జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మందా సురేష్, బి. ప్రభుదేవాలు మాట్లాడుతూ విద్యా రంగ సమస్యల పరిష్కారానికి, విద్యార్థి హక్కుల పరిరక్షణకు పోరాడుతామని జార్జి రెడ్డి పి.డి.ఎస్.యూ విస్తరణకు కృషి చేస్తామని తెలిపారు. ఎన్నికకు





నవాకరించిన రాష్ట్ర కవిుటీ కి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జార్జి రెడ్డి పి డి ఎస్ యూ రాష్ట్ర నాయకులు రాచకొండ ఉదయ్, ఖమ్మం జిల్లా నాయకులు యశ్వంత్, రాకేష్, గోపి, వంశీ, సతీష్, వినయ్, భవాని, నందిని, సెల్వ, సతీష్, తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలు జీవితంలో ఎదురయ్యే గెలుపు ఓటముల సారాంశాన్ని నేర్పిస్తాయి

### జిల్లా అభివృద్ధి సమన్వయ పర్యవేక్షణ (దిశా) కమిటీ మెంబర్ "వడ్ల నందు"



నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి

వికారాబాద్ అనంతగిరిపల్లి రెసిడెన్షియల్ పాఠశాలలో నిర్వహించిన 10%ష్ట్ర% జోనల్ క్రీడా పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు.విద్యార్థులకు బహుమతులు క్రీడా పరికరాలు డొనేట్ చేసిన వడ్ల నందు ఫౌండేషన్ చైర్మన్ "వడ్ల నందు" ను పాఠశాల సిబ్బంది సన్మానించి, ధన్యవాదాలు తెలియజేశారు. విద్యార్థులను ఉద్దేశించి వడ్ల నందు మాట్లాడుతూ...అట్టడుగు స్థాయి నుండి వచ్చిన విద్యార్థులు మంచి అలవాట్లు అవలంబించుకొని ఉన్నతమైన విద్యను అభ్యసించి అనుకున్న లక్ష్యాలను పూర్తి చేయాలన్నారు.
ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ రమాదేవి, మా శారద హాస్పిటల్ డైరెక్టర్, జిల్లా దిశా కమిటీ సభ్యులు డాక్టర్ రాజశేఖర్, మాజీ సర్పంచులు యాదగిరి, ఆనంద్ పీటి చందర్, వైస్ ప్రిన్సిపల్ జేజే ప్రవీణ్ కుమార్ పాఠశాల సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# నేటి బాలలే రేపటి పౌరులు బాలల దినోత్సవ శుభాకాంక్షలు : కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్



శేరిలింగంపల్లి నీలగిరి వార్త

శేరిలింగంపల్లి డివిజన్ లోగల కొండాపూర్ లోని సంస్కృతి గ్రూప్ అఫ్ స్కూల్స్ వారు ఏర్పాటు చేసిన ద్రోనాచార్య ఛాంపియన్స్ లీగ్ -2 కె 24 చిల్డ్రన్స్ డే ను పురస్కరించుకుని స్కూల్ ఛైర్మెన్ %డ% ఫౌండర్ లక్ష్మణ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా పాల్గొన్న శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ఈ సందర్బంగా జవహర్ లాల్ నెహ్రు చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. విశేష వేషాధారణలో చిన్నారులు ఆటపాటలతో ఉత్సాహపరిచారు. ఈ సందర్బంగా ఆయా పోటిల్లో గెలుపొందిన విద్యార్థులకు కార్పొరేటర్ షీల్డ్ లను బహుకరించారు. అనంతరం కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ మాట్లాడుతూ..దేశ తొలి ప్రధాని పండిట్ జవహర్ లాల్ నెహ్రూకు పిల్లలంటే చాలా ఇష్టమని అందుకు ఆయన పుట్టినరోజు సందర్భంగా చిల్డ్రన్స్ డే ను జరుపుకుంటామని అన్నారు. పిల్లలే దేశ భవిష్యత్తు అని జోహార్ లాల్ నెహ్రూ నమ్మారాని, బాలల దినోత్సవం అనేది పిల్లల అమాయకత్వం, ఉత్సకత, శక్తి, ఉత్సాహన్ని జరుపుకునే రోజు అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎక్స్ ఛైర్మెన్ తెలంగాణ వాటర్ రిసోర్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ వి ప్రకాష్ బాస్కెట్ బాల్ కోచ్ పవన్, స్కూల్ డైరెక్టర్ భవాని, ప్రిన్సిపల్స్ జ్యోతిర్ మయి, సుబ్బలక్ష్మి, జయంతి, స్కూల్ స్టాఫ్, విద్యార్థి విద్యార్థినుల తల్లి తండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# కమీషనర్ సార్ మీ ఆదేశాలు ఉత్తి త్తివేనా

### ఆక్రమ నిర్మాణాల పై చర్యలు ఉండవా

### శేరిలింగంపల్లి, శ్రీరాం నగర్ కాలనీ లలో అక్రమ అంతస్తులు.

### కొత్త చైన్ మైన్లు ఎక్కడ, సెక్షన్ ఆఫీసర్లు లేరా

శేరిలింగంపల్లి నీలగిరి వార్త




జంట సర్కిళ్ళలో చైన్ మైన్లు మారారు కొత్తవారు వచ్చారు. సెక్షన్ ఆఫిసర్లు మారారు. కాని కనబడరు.మరి అక్రమ అంతస్తులు సరా మాములే శేరిలింగంపల్లి, చందానగర్ జంట సర్కిళ్లలో పుట్ట గొడుగుల్లా ఆక్రమ నిర్మాణాలు చేపడుతుంటే చైన్ మెన్ల కు కనబడవు సెక్షన్ ఆఫిసర్లు అసలే పట్టించు కోరు ఒక వైపు జోనల్ కమీషనర్ ఎట్టి పరిస్థితులలో ను అక్రమ నిర్మాణాల ను ఉపేక్షించం అని ప్రెస్ మిట్ లు కానీ ఆదేశాలు బేఖాతరు ఒక వైపు బిల్డర్లు యెదేచ్ఛగా ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతూ ఉంటే టౌన్ ప్లానింగ్ ఎ సి పి లు పట్టించు కోవటం లేదని స్థానికులు. ఆరోపిస్తున్నారు ఇంత కు ముందు అదికారులు కనీసం నోటీసు లైన జారీ చేసే వారు ఇప్పటి కైనా జోనల్ కమీషనర్ పలు నివేదికలు తెప్పించు కొని అక్రమ నిర్మాణాల పై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# బాగా చదువుకుంటేనే మంచి భవిష్యత్తు




### చదువును అశ్రద్ధ చేయకుండా బాగా చదువుకోవాలి

### జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

నీలగిరి వార్తా వికారాబాద్ జిల్లా ప్రతినిధి

బాగా చదువుకుంటే మంచి బవిష్యతు ఉంటుందని , చదువును అశ్రద్ధ చేయకుండా అందరు బాగా చదువుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు.
గురువారం పట్టణంలో సంగం లక్ష్మి బాయి గురుకుల పాఠశాల నందు ఏర్పాటు చేసిన జాతీయ బాలల దినోత్సవం వేడుకలకు జిల్లాకలెక్టర్ ముఖ్య అతిదిగా హాజరయ్యారు. గురుకుల విద్యార్థినిలు బ్యాండ్ మార్చ్ ఫాస్ట్ ద్వార స్వాగతం పలికారు. పరిగి బాలసదనం విద్యార్థినిలచే ఏర్పాటు చేసిన నృత్య ప్రదర్శనను తిలకించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జాతీయ బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ రోజు చాచా నెహ్రూ పుట్టిన రోజు ను బాలల దినోత్సవం జరుపుకోవడం సంతోషమన్నారు. ఇది మన రోజు , ప్రపంచములో రాజులం , బాగా ఉండాలి, బాగా చదవాలి, విద్యార్థులు ఇష్టపడి చదివి ఉన్నత శిఖరాలు చేరుకోవాలని, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. నేను మీలాగే కష్టపడి చదివి ఈ స్థాయిలో ఉన్నానని, ప్రతి ఒక్కరూ చక్కగా చదివి విద్యలో ముందంజలో ఉండాలన్నారు. విద్యార్థులకు చదివే ఆయుధమని ప్రతి విద్యార్థి చదువులో రాణించాలన్నారు. బాల్యం నుండే చదువులో రాణించాలని,చదువు పట్ల నిరక్ష్యం వహించకుండా బాగా చదువుకుంటే భవిష్యత్తు లో మీ కాళ్ళ మీద మీరు నిలబడగల్గుతారని అన్నారు. పోటీలలో పాల్గొని గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.
అంతకు ముందు పట్టణంలో ఉండే జిల్లా పరిషత్ ఉన్నత బాలుర పాఠశాల ను సందర్శించారు. జాతీయ బాలల దినోత్సవం సందర్భంగా చిత్ర లేఖనం పోటీలను నిర్వహించారు. చిత్రలేఖనం పోటీలో ఉత్త్మమ ప్రతిభ కనబరిచిన వారికీ బహుమతి ప్రదానం చేయడం జరుగుతుందని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు తమ లక్ష్యాలను అదిగమించేందుకు ఉన్నతంగా విద్యను అభ్యసించాలని కలెక్టర్ సూచించారు. డిగ్రీ కళాశాలలో నీటి సౌకర్యం కల్పనతో పాటు మరుగుదొడ్ల మరమ్మతులకు అయ్యే ఖర్చుల వివరాలను సమర్పించాలని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో, జిల్లా విద్యా శాఖ అధికారి రేణుకా దేవి,శిశు సంక్షేమ అధికారి కృష్ణ వేణి , ప్రిన్సిపాల్ వేణుగోపాల్ రెడ్డి, కాంతారావు , శ్రీకాంత్, బాలికలు , ఉపాద్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ పార్టీ నూతన కార్యాలయాన్ని ప్రారంభించిన రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంఛార్జి రవికుమార్ యాదవ్

శేరిలింగంపల్లి నీలగిరి వార్త



శేరిలింగంపల్లి నియోజకవర్గం, గచ్చిబౌలి డివిజన్ పరిధి లోనీ నానక్ రామ్ గుడా గ్రామంలో గచ్చిబౌలి డివిజన్ ఉపాధ్యక్షులు శివాసింగ్ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన బీజేపీ పార్టీ కార్యాలయాన్ని రాష్ట్ర కార్య వర్గ సభ్యులు, శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంఛార్జి రవికుమార్ యాదవ్,గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రారం భించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు, కార్యకర్తలకు అందుబాటులో ఉండేందుకు పార్టీ కార్యాలయాలు ఉపయోగపడతాయని, ప్రజలు నిర్భయంగా వచ్చి తమ కష్టాలు చెప్పుకోవచ్చని తెలిపారు. తమ నాయకులు అందుబాటులో ఉండి ఫిర్యాదులు తీసుకొని సంబంధిత అధికారులకు తెలియజేస్తూ సమస్య పరిష్కారానికి కృషి చేస్తారన్నారు.ఈ కార్యక్రమంలో మాదాపూర్ డివిజన్ బీజేపీ కంటెస్టెంట్ కార్పొరేటర్ రాధాకృష్ణ యాదవ్, శేరిలింగంపల్లి డివిజన్ బీజేపీ కంటెస్టెడ్ కార్పొరేటర్ కంచర్ల ఎల్లేష్ , ఓబీసీ మోర్చ జిల్లా అధ్యక్షులు నాగేశ్వర్ గౌడ్, రంగారెడ్డి జిల్లా గిరిజన మోర్చా అధ్యక్షుడు హనుమంతు నాయక్ రంగారెడ్డి జిల్లా సంయుక్త కార్యదర్శి రవీందర్ రెడ్డి , రంగారెడ్డి జిల్లా అర్బన్ కార్యదర్శి వరలక్ష్మి ధీరజ్, మీన్ లాల్ సింగ్, సంతోష్ సింగ్ గచ్చిబౌలి డివిజన్ ఉపాధ్యక్షులు,తిరుపతి, గచ్చిబౌలి డివిజన్ కిసాన్ మోర్చా అధ్యక్షులు కిషన్ గౌలి, గచ్చిబౌలి డివిజన్ ఓ బి సి ఉపాధ్యక్షులు హరీష్ శంకర్ యాదవ్, సీనియర్ నాయకులు రంజిత్ పూరీ, శ్రీకాంత్ రెడ్డి, శేఖర్, రాజు, రంగస్వామి, గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని రాష్ట్ర నాయకులు, డివిజన్ నాయకులు, స్థానిక నేతలు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రగతి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చిల్డ్రన్స్ డే వేడుకలు



మల్కాజ్గిరి నీలగిరి వార్త ప్రతినిధి జంగిలి శివకుమార్

సాయినాథ్ పురం లోని ప్రగతి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈరోజు అంగరంగ వైభవంగా చిల్డ్రన్స్ డే వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సినీ గేయ రచయిత సుద్దాల అశోక్ తేజ హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రగతి నగర్ కాలనీకి చెందిన బాలుడు క్లే ఆర్టిస్ట్ గా ఎన్నో అవార్డులు పొందిన మాష్టర్ హితాన్ష్ రాజ్ ను సుద్దాల అశోక్ తేజ అభినందించారు. ఆ పిల్లాడి ని అనేక ప్రశ్నలు అడిగి తెలుసుకున్నారు. పట్టుదలతో ఏదైనా సాధించవచ్చని అనుకున్నది సాధించేవరకు విశ్రమించవద్దని పిల్లలకు సందేశాన్నిచ్చారు. అనంతరం పాటలు పాడి పిల్లలను ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ సునీత చంద్రశేఖర్ యాదవ్, కాలనీవాసులు, పిల్లలు మొదలైన వాళ్ళు హాజరయ్యారు.

# సమ్మెకు సిద్దంకండి: సి ఐ టి యు జిల్లా అద్యక్షులు బ్రహ్మేచారి

భద్రాచలం నీలగిరి వార్త :



గిరిజన కార్మికుల గత ఏడు రోజులుగా ఆకలి కేక పేరిట ఐటీడీఏ ఎదుట రిలే నిరాహార దీక్షలు చేస్తున్నప్పటికీ ప్రభుత్వంగాని జిల్లాలోని ఎమ్మెల్యేలు గానీ ఏమాత్రం స్పందించడం లేదని కాబట్టి కార్మికులందరూ నిరవధిక సమ్మెకు సిద్ధం కావాలని జిల్లా అధ్యక్షులు కె బ్రహ్మాచారి పిలుపునిచ్చారు. గురువారం ఏడవ రోజు దీక్షలో పాల్గొని మాట్లాడుతూ ఆకలిబాదలు తీర్చండి లేదంటే
సమ్మె చేస్తామని పియంహెచ్ హాస్టల్ వర్కర్స్ నోటీస్ఇచ్చి దీక్షలుచేస్తున్నప్పటికి ప్రభుత్వం స్పందించకపోవడం బాధ్యతారాహిత్యంగా పేర్కొన్నారు. జిల్లాలో ఉన్న నలుగురు గిరిజన ఎమ్మెల్యేలకు గాను ముగ్గురు గిరిజన ఎమ్మెల్యేలకు వినతి పత్రాలు అందజేశామని వారు సైతం సమస్యపై అంటి ముట్టనట్టు వ్యవహరిస్తున్నారని సిఐటి యు విమర్శించింది. పోరాటాన్ని ఉధృతం చేయాలని నిర్ణయించింది. అందుకే సమ్మెకు అన్ని మండలాల్లో ప్రజాసంఘాలను, రాజకీయ పార్టీ లను కలిసి మద్దతు కూడగట్టాలని నిర్ణయించింది. పోరాటంలో విద్యార్థి, యువజన సంఘాలతో పాటు ఆదివాసీ సంఘాలను సైతం మద్దతుగా నిలబెట్టేందుకు సన్నాహాలు చేయాలని సిఐటియు కార్మికులకు విజ్ఞప్తి చేసింది 17నెలల పెండిగ్ జీతాలకోసం చేపట్టిన ఆకలికేక
దీక్షలు ఐటిడిఎ ఎదుట 7వరోజు కొనసాగాయి.
ఈ సందర్భంగా తెలంగాణ గిరిజన సంక్షేమ శాఖ హాస్టల్ డ్కెలీవేజ్ మరియు ఔట్సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు)దీక్షలను ప్రారంభించి బ్రహ్మాచారి మాట్లాడారు. 22నెలలుగాను ఐటిడిఎ పిఒ 6నెలల జీతం ఇచ్చారని ఇంకా 16 నెలల జీతాలు రావలసి వుంది. గిరిజన కార్మికులు వేతనాలు లేకుండా పస్తులు ఉంటున్నారని మంత్రులకు, అధికారులకు ఎన్నిసార్లు విన్నవించినా ఫలితం లేకుండా పోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. గిరిజన కార్మికుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం యొక్క మొండి వైఖరి విడనాడాలని, వెంటనే బకాయి వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. అనంతరం సమ్మెకు వెళ్లాలని సమ్మె జరిగితే విద్యార్థులకు ఎదురయ్యే ఇబ్బందులకు ఉమ్మడి జిల్లాలో ని ముగ్గురు మంత్రులు జిల్లాలోని గిరిజన ఎమ్మెల్యేలు ఐటీడీఏ అధికారులు బాధ్యత వహించాలని అన్నారు ఈ కార్యక్రమం లో సిఐటియు నాయకులు నాగరాజుతోపాటు దీక్షల్లోహాస్టల్ వర్కర్స్ యూనియన్ నాయకులు ,జయ,తిరుపతమ్మ,,రాజ్యలక్ష్మి, ,శ్రీను,సుభద్ర,కూమారి,వీరి ,భద్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఆహ్వానం





ఎల్బీనగర్ నీలగిరి వార్త (నవంబర్ 14):

కర్మన్ ఘాట్ హనుమాన్ దేవాలయ కార్యనిర్వాహణ అధికారిణి లావణ్య గురువారం టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ మధుయాష్కీ గౌడ్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. కార్తీక పౌర్ణమిని పురస్కరించుకొని దేవాలయంలో శుక్రవారం ఉదయం నుంచి జరగనున్న ప్రత్యేక పూజా కార్యక్రమాలకు హాజరుకావాలని ఆహ్వాన పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా దేవాలయ అభివృద్ధి విషయాలపై మధుయాష్కీ తో మాట్లాడారు. చంపాపేట డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీపాల్ రెడ్డి, ఆలయ అర్చకులు తదితరులు పాల్గొన్నారు.



ఎల్బీనగర్ నీలగిరి వార్త( నవంబర్ 14) :

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని జూబ్లీ హిల్స్‌లోని వారి నివాసంలో బ్రిటిష్ హైకమిషనర్ లిండీ కామెరాన్ గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ భేటీలో టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ మధుయాష్కీ గౌడ్ కూడా పాల్గొన్నారు.

# ఘనంగా జరిగిన బ్రాహ్మణ సేవా సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు దేశ్ముఖ్ రమా కుమార్ జన్మదిన వేడుకలు

### హాజరైన తెలంగాణ బ్రాహ్మణ సేవా సమితి రాష్ట్ర అధ్యక్షుడు పోచంపల్లి రమణారావు...



శేరిలింగంపల్లి నీలగిరి వార్త

న్యూ మారుతి నగర్ లో దేశ్ముక్ రమా కుమార్ నివాసంలో పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగాయి. ఇట్టి కార్యక్రమానికి తెలంగాణ బ్రాహ్మణ సేవా సమితి రాష్ట్ర అధ్యక్షుడు పోచంపల్లి రమణారావు పాల్గొని వారికి శుభాకాంక్షలు తెలిపారు. దేవులపల్లి రంగారావు మాట్లాడుతూ శతమానం ఆయురారోగ్యాలతో ఉండాలని ఆ భగవంతుని వేడుకుంటూ వారికి అనేక అనేక మంగళ శాసనాలు చేశారు. ఇంకా ఇట్టి కార్యక్రమంలో తెలంగాణ బ్రాహ్మణ సేవా సమితి రాష్ట్ర కోశాధికారి మంత్రి సునీల్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అవ్వా లక్ష్మీ నరసింహారావు, రంగారెడ్డి జిల్లా సహాయ కార్యదర్శి దేవులపల్లి అశోక్ కుమార్, రమా కుమార్ సోదరులుదేశ్ముఖకోటగిరి రావు, తదితర బ్రాహ్మణ సభ్యులు హాజరై వారికి పూర్తి ఆయురారోగ్యాలను కలిగించాలని వేడుకుంటూ. వారికి శుభాకాంక్షలు అందించారు.

# హయగ్రీవ ఆసుపత్రి ఘనంగా ప్రారంభోత్సవం



వనస్థలి పురం నీలగిరి వార్త (నవంబర్ 14):

వనస్థలిపురం గురుద్వారా రోడ్డులో డాక్టర్ రాజు అధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన హయగ్రీవ ఆసుపత్రిని గురువారం లక్ష్మీ హాస్పిటల్ యజమాని డాక్టర్ లక్ష్మీ ముఖ్య అతిథిగా హాజరై ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వనస్థలి పురంలో అధునాతన పరికరాలతో ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా ఆసుపత్రిని నిర్మించడం ఆనందంగా ఉందన్నారు. రోగులకు నాణ్యమైన వైద్యాన్ని అందించడం ద్వారా వారి మన్ననలు పొందగలరని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ హేమ, డాక్టర్ వాణి, వినోద్, తుర్కయంజాల మున్సిపల్ కౌన్సిలర్ లు బొక్క .రవీందర్ రెడ్డి, బొక్క. శ్రీలత గౌతమ్ రెడ్డి, వనస్థలి పురం కార్పొరేటర్ రాగుల వెంకటేశ్వర రెడ్డి,మాజీ కార్పొరేటర్ జిట్టా.రాజశేఖరరెడ్డి, టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు చింతెల రవికుమార్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.



# అన్నదాతల అభివృద్దే సహకార సంఘాల ధ్యేయం

**- సహకార వారోత్సవాలలో జెండా ఆవిష్కరించిన చైర్మన్ జడ రాములు యాదవ్**



నీలగిరి వార్త/ నవంబర్ 14 నల్గొండ జిల్లా ప్రతినిధి :శంకర్

అన్నదాతల అభివృద్ధి ధ్యేయంగా సహకార సంఘాలు పనిచేస్తాయని పిఏసిఎస్ చైర్మన్ జడ రాములు యాదవ్ అన్నారు. ఈనెల 14 నుంచి 20 వ తేదీ వరకు నిర్వహించబోయే సహకార వారోత్సవాల్లో భాగంగా గురువారం మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం ఆవరణలో చైర్మన్ జడ రాములు యాదవ్ సహకార సంఘం జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. సహకార వ్యవస్థ బలోపేతం, రైతులకు నిత్యం విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉండే విధంగా పాడి పరిశ్రమ అభివృద్ధికి సహకార సంఘం తోడ్పడుతుందన్నారు. సంఘం యొక్క సేవలను రైతులు సద్వినియోగం చేసుకొని అభివృద్ధి పొందాలన్నారు.కార్యక్రమంలో వైస్ చైర్మన్ వల్లభ దాస్ పద్మవెంకటయ్య, డైరెక్టర్లు మాలి శంకర్ రెడ్డి, చిర్ర సాంబమూర్తి, పుట్టల లక్ ప్రకాష్, సీఈవో రవీందర్రావు, మాజీ సర్పంచి వల్లపు దాస్ యాకోబు, సిబ్బంది శేఖర్,యాదగిరి,గిరి రైతులు తదితరులు పాల్గొన్నారు.

# సమగ్ర కుటుంబ సర్వే ని సందర్శించిన డిప్యూటీ సీఎంవో ఆఫీస్ అధికారులు



నీలగిరి వార్త / నవంబర్ 14 నల్గొండ జిల్లా ప్రతినిధి :శంకర్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వే ను డిప్యూటీ సీఎంవో ఆఫీస్ అధికారులు గురువారం నాడు మిర్యాలగూడ మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డులను సందర్శించి సర్వేపై సంతృప్తి వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో వి కోటేశ్వరరావు క్యాస్ట్ సర్వే టీం జనరల్ మేనేజర్, జాడిగడప రవిచంద్ర,మున్సిపల్ కమిషనర్ యూసఫ్ అలీ, టీపీవో అంజయ్య, వార్డ్ ఆఫీసర్ చిలకలసైదులు, సురేష్, ప్రతాప్ పాల్గొన్నారు.

# జయ స్కూల్ నందు ఘనంగా బాలల దినోత్సవం వేడుకలు



నీలగిరి వార్త, సూర్యాపేట టౌన్:-

సూర్యాపేట జిల్లా కేంద్రంలోని నెహ్రూ నగర్ నందు గల జయ కిడ్స్ స్కూల్ నందు భారత ప్రథమ ప్రధానమంత్రి జవహర్‌లాల్ నెహ్రూ జన్మదినం బాలలదినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు జాతీయ నాయకుల వేషధారణలో అలరించారు. తెలంగాణ తల్లి, దుర్గాదేవి, స్వామి వివేకానంద, సుభాష్ చంద్రబోస్, శివాజీ, అల్లూరి సీతారామరాజు వేషధారణలో చిన్నారులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఈ కార్యక్రమంలో జయ స్కూల్ కరస్పాండెంట్ జయ వేణుగోపాల్ మాట్లాడుతూ తమ పాఠశాల యందు ప్రథమ ప్రధానమంత్రి జవహర్‌లాల్ నెహ్రూ జన్మదినం సందర్భంగా దేశభక్తిని చాటే విధంగా చిన్నారుల వేషధారణతో సాంస్కృతిక కార్యక్రమాలు, చిన్నారుల నృత్యాలు అలరించే విధంగా వున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో జయ స్కూల్ డైరెక్టర్‌లు జెల్లా పద్మ, బింగి జ్యోతిలు, పాఠశాలసిబ్బంది,చిన్నారులు పాల్గొన్నారు.

# కొండ లక్ష్మణ్ బాపూజీ విగ్రహావిష్కరణ విజయవంతం చేయాలి

**కరపత్రాలు పంపిణీ చేసిన మహిళలు**



దేవరకొండ నీలగిరి వార్త

తెలంగాణ తొలి మలి ఉద్యమకారుడు బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి పేదల పెన్నిధి తెలంగాణ జాతిపిత దివంగత కీర్తిశేషులు శ్రీ ఆచార్య కొండ లక్ష్మణ్ బాబూజీ కాంస్య విగ్రహ ఆవిష్కరణను దేవరకొండ పట్టణంలోని చేనేత సహకార సంఘం భవనం ముందు ఏర్పాటు చేస్తున్నట్లు తెలంగాణ చేనేత ఐక్యవేదిక నలగొండ జిల్లా అధ్యక్షురాలు చేరిపల్లి జయలక్ష్మి తెలిపారు. బుధవారం పట్టణంలోని బి ఎన్ ఆర్ కాలనీ, సంజయ్ కాలనీ, గాంధీనగర్, తదితర వార్డులలో మహిళలు ఇంటింటికి వెళ్లి బొట్టు పెట్టి కొండ లక్ష్మణ్ బాపూజీ విగ్రహ ఆవిష్కరణకు రావాల్సిందిగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా తెలంగాణ చేనేత ఐక్యవేదిక నల్లగొండ జిల్లా అధ్యక్షురాలు చెరుపల్లి జయలక్ష్మి మాట్లాడుతూ అత్యంత భారీగా నిర్వహించే కొండ లక్ష్మణ్ బాపూజీ విగ్రహావిష్కరణ కార్యక్రమంలో మహిళలు అధిక సంఖ్యలో హాజరై భోజన ప్రసాదాన్ని స్వీకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గంజి యాదమ్మ, కర్నాటి వెంకటమ్మ , సుమలత,ఆయా వార్డుల మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# క్రీడల ద్వారా శారీరక దారుణ్యం పెంపొందించుకోవాలి

**సాంఘిక సంక్షేమ గురుకుల జూనియర్ కళాశాలలో టెన్త్ జోనల్ స్పోర్ట్స్ మీట్**





దేవరకొండ నీలగిరి వార్త

క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు శారీరిక దారుఢ్యాన్ని పెంపొందించుకునేటువంటి అవకాశం ఉంటుందని దేవరకొండ ఆర్డీఓ రమణారెడ్డి పేర్కొన్నారు సోమవారం గురువారం సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నియోజకవర్గం లోని డిండి జూనియర్ కళాశాల విద్యార్థులకు టెన్త్ జోనల్ స్పోర్ట్స్ మీట్ 2024- 25 ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థినిలు విద్యతో పాటు క్రీడారంగాల వైపు ఆసక్తిని కనబడచాలని అందుకోసం ఉపాధ్యాయులు నిరంతరం క్రీడల వైపు విద్యార్థులను తర్ఫీదు చేస్తూ క్రీడాశక్తిని పెంపొందించుకునే విధంగా తయారు చేయాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని తెలిపారు ఈ సందర్భంగా ఆర్డీవోను ఘనంగా సన్మానించారు .ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో బాలల దినోత్సవం

**విద్యార్థులకు వ్యాసరచన వకృత క్విజ్ పోటీలు**

**బహుమతులు అందజేత**

**దేశ భవిష్యత్తు తరగతి గదిలోనే**

**ఉత్తమ విద్యార్థులుగా తీర్చిదిద్దాల్సింది**

**ఉపాధ్యాయులు**

**దేవరకొండలయన్స్ క్లబ్ అధ్యక్షులు వస్కుల సత్యనారాయణ**





దేవరకొండ నీలగిరి వార్త

బాలల దినోత్సవం పురస్కరించుకొని చందంపేట మండల కేంద్రం లోని జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో బాలల దినోత్సవం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ అధ్యక్షులు వస్కుల సత్యనారాయణ మాట్లాడుతూ లయన్ వనం శ్రీనివాసులు నాగలక్ష్మిల వివాహ వార్షికోత్సవం సందర్భంగా విద్యార్థులకు వక్రత వ్యాసరచన పోటీలను నిర్వహించి బహుమతులను అందజేసినట్లు ఆయన తెలిపారు. విద్యార్థులు విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో చందంపేటఎంఈఓ చందర్ నాయక్, ఉపాధ్యాయులు గోవిందు కొండయ్య దేవరకొండ కిరాణా జనరల్ మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షులు నీల బుచ్చయ్య ప్రధాన కార్యదర్శి లయన్ కుంచకూరి లక్ష్మణ్ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# పండిత్ జవహర్లాల్ నెహ్రూ 135వ జయంతి



దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం పండిత్ జవహర్లాల్ నెహ్రూ విగ్రహానికి అధ్యక్షుడు ఎన్విటి సభ్యులు, చిన్నారులతో కలిసి పూలమాలలు వేసి నివాళులు అర్పించినారు. అనంతరం అధ్యక్షుడు ఎన్విటి మాట్లాడుతూ దేశానికి స్వాతంత్రము తెచ్చిపెట్టిన మహనీయులను మరువరాదని, వారి యొక్క జయంతి వర్ధంతులను నిర్వహించుకోవాలని, భారతదేశ తొలి ప్రధాని జవహర్లాల్ నెహ్రూ చాచాజీ పండిత్ జి గా ప్రచారం పొందిన రచయితని. పండితుడు, రాజకీయవేత, పిల్లలు సమాజానికి పునాదుల వంటి వారు అని, దేశ భవిష్యత్తు వారిపైనే ఆధారపడి ఉందని, లక్ష్యాన్ని సాధించలేని జ్ఞానం నిరుపయోగమైనదని ఈ సందర్భంగా వారన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి తాళ్ల శ్రీధర్ గౌడ్, కోశాధికారి కృష్ణ కిషోర్, లీగల్ అడ్వైజర్ ఉమా మహేష్, బత్తుల అమర్, భాస్కర్ రెడ్డి, రాజకుమార్ రెడ్డి తాళ్ల సురేష్, వేముల రాజు, ఫోటోగ్రాఫ్ అసోసియేషన్ జిల్లా కోశాధికారి భాస్కర్, కరాటే మాస్టర్ శ్రీను, డాన్స్ మాస్టర్ జగన్, హరికృష్ణ ,చక్రపాణి, గణేశ్, కిరణ్ సాయి, కృష్ణవేణి టాలెంట్ స్కూల్ సిబ్బంది మహేందర్, జాంగిర్ ,కౌమది, చరణ్, విద్యార్థులు క్రీడాకారులు కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

# గాంధీజీలో ఘనంగా బాలల దినోత్సవం



**బాల్యం భగవంతుడు ఇచ్చిన ఓ అమూల్యమైన వరం... ట్రస్మా జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కోడి శ్రీనివాసులు**

చండూరు, నీలగిరి వార్త ప్రతినిధి, నవంబర్ 14:

అందరూ అనుభవించే బాల్యం... భగవంతుడు ఇచ్చిన అమూల్యమైన వరం అని గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్, ట్రస్మా జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కోడి శ్రీనివాసులు అన్నారు.

స్థానిక గాంధీజీ విద్యాసంస్థల యందు జవహర్ లాల్ నెహ్రూ జన్మదినం సందర్భంగా గురువారం జరిగిన బాలల దినోత్సవ వేడుకలలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభం, శుభం తెలియని ఆ పసి మనసులు పూతోటలో అప్పుడే పరిమళించిన పువ్వులని, అందుకు సూచికగా ప్రపంచవ్యాప్తంగా ఆయా దేశాలలో బాలల దినోత్సవాలు జరుపుకుంటారని, అలాగే మనదేశంలో ప్రతి సంవత్సరం నవంబర్ 14న బాలల దినోత్సవం జరుపుకుంటామన్నారు, నెహ్రూ కు పిల్లలతో ఉన్న బాంధవ్యాన్ని తెలుపుతూ ఈ ఉత్సవం జరుపుకుంటారన్నారు. పిల్లలు నెహ్రూను చాచా నెహ్రు అని ప్రేమగా పిలిచేవారన్నారు. భారత



తపాలా శాఖ ప్రతి సంవత్సరం ఈరోజు తపాలా బిళ్ళను విడుదల చేస్తుందని తెలిపారు. ప్రతి విద్యార్థి ఉన్నత చదువులు చదివి ఎంతో ఉన్నత స్థాయికి చేరాలని పిలుపునిచ్చారు. ప్రతి ఒక్క విద్యార్థి కష్టపడి కాకుండా ఇష్టపడి చదివితే ఉన్నత ఫలితాలు సాధిస్తారన్నారు. దేశ నాయకుల వేషధారణలో చిన్నారులు అలరించారు. వారు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో గాంధీజీ విద్యాసంస్థల డైరెక్టర్ సరికొండ వెంకన్న, ప్రిన్సిపల్స్ సత్యనారాయణమూర్తి, పులిపాటి రాధిక, కందుల కృష్ణయ్య, విజయ కుమారి, తరుణ్ మాస్టర్, విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# పకడ్బందీగా కులగణన సర్వేను నిర్వహించాలి : ఎమ్మెల్యే బాలు నాయక్



దేవరకొండ నీలగిరి వార్త

కుల గణన, సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ ఆయన సొంత గ్రామం అయిన సూర్య తండాలో కుల గణన సమగ్ర ఇంటి సర్వే లో తన వివరాలను ఆర్డిఓ రమణారెడ్డి ఎంపీడీవో డానియల్ ఎన్యుమరైటర్స్ తో కలిసి వివరాలను నమోదు చేశారు. సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని ఒక్కొక్కటిగా కాంగ్రెస్ పార్టీ నిలబెట్టుకుంటూ వస్తుందని అందులో భాగంగా ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు కుల గణన సర్వేను చేపట్టాము అని అన్నారు. ఆయా వర్గాల వారికి సామాజిక న్యాయం చేయడం కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం కుల గణన సర్వేను నిర్వహించింది అన్నారు. ఖచ్చితమైన సమాచారాన్ని ప్రజలు ఎన్యూమరేటర్లుకు అందించి నమోదు చేసుకోవాలని కోరారు. ప్రతి ఇంటిని సందర్శించి సమగ్ర సమాచారం సేకరించాలని ఎన్యుమారేటర్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ ఆర్డిఓ రమణారెడ్డి ,దేవరకొండ ఎంపీడీవో డానియల్,ఏఈ శంకర్, మాజీ సర్పంచ్ నాయరాయణ నాయక్,నేనావత్ గోపాల్ నాయక్,హన్మంతు, రెడ్య, లచ్చిరామ్, కొర్ర నాయక్, దాంజిలాల్, దాస్య,కిషన్,గోపాల్, లాలు, రాజు, మణిపాల్,యువ నాయకులు బాబు రామ్ నాయక్, సుభాష్ నాయక్,అధికారులు శ్రీరామ్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# లిటిల్ ఫ్లవర్ అప్పర్ ప్రైమరీ స్కూల్లో ఘనంగా బాలల దినోత్సవం




దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ పట్టణంలోని లిటిల్ ఫ్లవర్ అప్పర్ ప్రైమరీ స్కూల్లో గురువారం బాలల దినోత్సవం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చేరిపల్లి రాజేష్ మాట్లాడుతూ చిన్నారులను స్వాతంత్ర సమయోధులుగా వీర నారి ఝాన్సీ లక్ష్మీబాయి సర్దార్ వల్లభాయ్ పటేల్ వివిధ రూపాలలో చిన్నారులు వేషధారణలతో పాఠశాలలో సందడి చేశారని తెలిపారు. చిన్నారులకు పాఠశాల తరగతి గదినుండే దేశభక్తి పెంపొందించుకునే విధంగా పాఠశాలలో ఉపాధ్యాయులు బోధన చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి హెచ్ఎం రమ్య ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# డయల్ యువర్ డీఎం

**ఫోన్ ద్వారా సమస్యలను పరిష్కరించుకోవాలి**

**దేవరకొండ డిపో మేనేజర్ తల్లాడ రమేష్ బాబు**



దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ డిపోలో ఈనెల15 న మధ్యాహ్నం3.00 నుండి 4:00 గంటల వరకూ డయల్ యువర్ డీఎం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు దేవరకొండ డిపో మేనేజర్ రమేష్ బాబు తెలిపారు. దేవరకొండ డిపో పరిధిలో, ఆర్టీసీ బస్సులకు సంబంధించిన ఏమయినా సూచనలు ,సలహాలు లేదా ఏవైనా సమస్యలను తెలియజేయడానికి ,పైన సూచించిన సమయంలో 9959226 311 నంబర్ కు డయల్ చేయవలసిందిగా కోరారు.

# ఫ్రెండ్స్ పెండ్లికి వచ్చి యువకుని మృతి



మర్రిగూడ, నీలగిరి వార్తా ప్రతినిధి, నవంబర్ 14:

ఫ్రెండ్స్ పెళ్లి శుభకార్యానికి వచ్చి కాలువలో పడి యువకుడు మృతి చెందిన ఘటన గురువారం మర్రిగూడ మండలంలో చోటు చేసుకుంది.స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం..మర్రిగూడ మండలం రాంరెడ్డి పల్లి గ్రామంలో ఫ్రెండ్స్ పెళ్ళికని వరంగల్ కు చెందిన బాలచందర్ ( 25) అనే సాఫ్ట్ వేర్ ఉద్యోగి మరో ఎనిమిది మంది ఫ్రెండ్స్ తో కలిసి హైదరాబాద్ నుండి వచ్చాడు. బాలచందర్ స్నానం చేయడానికి కాలువ వద్దకు వెళ్లాడు. ప్రమాదవశాత్తు కాలుజారి కాలువలో పడడంతో ఈత రాకపోవడంతో మృతి చెందాడు. మృతుని తల్లి తండ్రి చిన్నప్పుడే మృతి చెందినట్లు స్నేహితులు తెలిపారు. ఘటనా స్థలానికి మర్రిగూడ ఎస్సై కే.రంగారెడ్డి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం దేవరకొండ ప్రభుత్వాసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# జగన్నాధపురం పాఠశాలలో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు



మునగాల ప్రతినిధి నీలగిరివార్త: నవంబర్ 14

మునగాల:మండలపరిధిలోని జగన్నాధపురం ప్రాథమికోన్నత పాఠశాలలో గురువారంనాడు మన భారతదేశ తొలి ప్రధాని జవహర్లాల్ నెహ్రూ జన్మదినాన్ని పురస్కరించుకొని ఘనంగా బాలల దినోత్సవ కార్యక్రమంనిర్వహించారు.ఈ సందర్భంగా నెహ్రూ చిత్ర పటానికి పూలమాలలువేసి,ఘనంగా నివాళులర్పించారు.బాలల దినోత్సవ సందర్భంగా పిల్లలకు ఆటపాటలు ,క్విజ్ అహల్లాదకరమైన వాతావరణంలో నిర్వహించి పిల్లలకు బహుమతి ప్రధానోత్సవం కార్యక్రమం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం. సతీష్ కుమార్, సహోపాధ్యాయులు వక్కంతుల భరత్ బాబు, అమ్మఆదర్శ పాఠశాల చైర్మన్ వి.నాగమణి, పాల్గొన్నారు,ఈసందర్భంగా ఉపాధ్యాయుడు వి. భరత్ బాబు విద్యార్థులందరికీ నోటు పుస్తకములు బహుకరించటంజరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పిల్లల యొక్క భవిష్యత్తు తరగతి గదిలోనే ప్రారంభమవుతుందని, మనదేశ తొలిప్రధాని వ్యాఖ్యానించిన అంశాలను ప్రస్తిస్తూ ఆ గురుతర బాధ్యత ఉపాధ్యాయులపై,తల్లిదండ్రులపై, సమాజంపై ఉంటుందని, నేటి బాలురే రేపటి భావిభారత పౌరులుగా దేశానికి దిక్సూచిగా దిశా నిర్దేశం చేయగలరని,విజ్ఞాన దీపికలు కాగలరని, బాల్యము క్రమశిక్షణతో ఆటపాటలతో ఆనందకరంగా విజ్ఞానదాయకంగా ఉండాలని తెలియజేసినారు.
ఉపాధ్యాయుడు వక్కంతుల భరత్ బాబు మాట్లాడుతూ, ప్రతి సంవత్సరం బాలలదినోత్సవం రోజు అన్ని తరగతులలో చదువులో ఆటలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతి ప్రధానోత్సవం చేస్తానని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.

# రింగుల జుట్టు సిన్నోడు డీజే రీమిక్స్ ప్రోమో పోస్టర్ రిలీజ్

**అన్ని వర్గాలను ఆకర్షిస్తున్న ప్రోమో**

**అన్ని హంగులతో ముస్తాబై ముందుకు వచ్చిన ప్రోమో**

**పోస్టర్ను ఆవిష్కరించిన స్నాపర్ మ్యూజిక్ యూట్యూబ్ ఛానల్**

**నిర్మాత ముసిని యశ్వంత్ నేత...**

**జగిత్యాల, కరీంనగర్ లోకేషన్లలో రెండు రోజులు పాట చిత్రీకరణ.**

**మంచి ప్రజాదరణ పొందుతుంది నిర్మాత**

**ముసిని యశ్వంత్ నేత**

దేవరకొండ నీలగిరి వార్త




యూట్యూబ్ రంగంలో అనేక సంచలనాలు సృష్టిస్తూ ప్రేక్షకులను ఆకర్షిస్తూ తనదైన తరహాలో కొత్తదానానికి స్వాగతిస్తూ యువతను ఆకర్షించే విధంగా యూట్యూబ్ సాంగ్స్ నిర్వహిస్తున్న దేవరకొండ పట్టణానికి చెందిన స్నాపర్ మ్యూజిక్ నిర్మాత ముసిని యశ్వంత్ నేత రింగుల జుట్టు డీజే రీమిక్స్ చిన్నోడు పోస్టర్ను గురువారం రిలీజ్ చేశారు. ఈ సందర్భంగా నిర్మాత ముసిని యశ్వంత్ మాట్లాడుతూ..
శుక్రవారం ఉదయం రింగుల జుట్టు సిన్నోడు డిజె రీమిక్స్ సాంగ్ ప్రోమో యూట్యూబ్ లో అప్లోడ్ అవుతుందని ఈ పాట ను ప్రేక్షకులందరూ వీక్షించి విజయవంతం చేయాలని కోరారు...
అలాగే గత మార్చి నెలలో వచ్చిన రింగుల జుట్టు సిన్నోడు కాన్సెప్ట్ మెలోడీ పాటను వీక్షకులు ఎంతో ఆదరాభిమానాలతో ఆదరించి పాట ను విజయవంతం చేశారు
అదేవిధంగా నవంబర్ లో జగిత్యాల, కరీంనగర్ లొకేషన్లలో రింగుల జుట్టు సిన్నోడు డీజే వర్షన్ పాటను యూట్యూబ్లో సెన్సేషనల్ కొరియోగ్రాఫర్ శేఖర్ వైరస్ కొరియోగ్రఫీ, డైరెక్షన్ లో, హరీష్ పటేల్ డిఓపి నేతృత్వంలో, జగిత్యాల చిరంజీవి ప్రొడక్షన్ మేనేజర్, జగన్ డాన్స్ మాస్టర్ పర్యవేక్షణలో డీజే వర్షన్ పాటను రెండు రోజులు అత్యంత నూతన టెక్నాలజీలతో పాటను చిత్రీకరించారు. ఈ పాటలో హీరోయిన్ గాఈటీవీ డి కంటెస్టెంట్ బిట్టు డాన్సర్, యూట్యూబ్ ఫోక్ యాక్టర్ ముసిని అంజిబాబు లు కలసి చాలా అద్భుతంగా నటించారు. ఈ కార్యక్రమంలో ప్రొడ్యూసర్ ముసిని యశ్వంత్ లక్ష్మణ్ నేత, హీరో అంజిబాబు, పులిపాటి ధనంజి ,జగన్ మాస్టర్, ధర్మారపు దేవేందర్, రెడ్డి శివ, యాక్టర్ అమితేష్, కొప్పోలు నిరంజన్, పిట్టల యాదయ్య ,నేనావత్ లక్ష్మణ్, ఎండి రహీం ,తదితరులు పాల్గొన్నారు.

# కోటి దీపోత్సవంలో పాల్గొన్న మహిళలు






దేవరకొండ నీలగిరి వార్త

భక్తి టీవీ ఆధ్వర్యంలో కార్తీక మాసం లో నిర్వహించే కోటి దీపోత్సవ కార్యక్రమంలో దేవరకొండ పట్టణానికి చెందిన ఆర్యవైశ్య మహిళలు గురువారం పెద్ద ఎత్తున హాజరై కోలాట నృత్య ప్రదర్శనను ప్రదర్శించారు. ఈ సందర్భంగా చీదెళ్ల శ్రీదేవి మాట్లాడుతూ కార్తీక మాసం వచ్చిందంటే దేవాలయాలలో దీపారాధనలతో పాటు భక్తి పరవశ్యమైన కార్యక్రమాలు నిర్వహిస్తారని తెలిపారు. దేవరకొండ పట్టణంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో ప్రతిరోజు నిత్యం సాయంకాల మేళ ఆకాశ దీప కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు. కోటి దీపోత్సవ కార్యక్రమంలో పాల్గొని విజేతలుగా నిలిచి జ్ఞాపికలను అందుకున్నారని ఆమె పేర్కొన్నారు. కోటి దీపోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న మహిళలందరికీ శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయం ఆధ్వర్యంలో కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు.

# అన్ని రకాల వరి ధాన్యాన్ని కొనుగోలు చేయాలి

**మల్లు నాగార్జున రెడ్డి సిపిఎం పార్టీ జిల్లాకార్యదర్శి**

మునగాల ప్రతినిధి నీలగిరివార్త: నవంబర్ 14



మునగాల :- రైస్ మిల్లుల ద్వారా ఐకెపి కేంద్రాల ద్వారా అన్ని రకాల వరి ధాన్యాన్ని కొనుగోలు చేయాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి ప్రభుత్వానికి డిమాండ్ చేశారు, గురువారం గణపవరంలో సిపిఎం పార్టీ ఏర్పాటు చేసిన మండల కమిటీ సమావేశంలో సిపిఎం పార్టీ జిల్లాకార్యదర్శి మల్లు నాగార్జున్ రెడ్డి మాట్లాడుతూ, ఐకెపి కొనుగోలు కేంద్రాలు ప్రారంభమై రోజులు గడుస్తున్నా ఇంతవరకు ధాన్యం కొనుగోలు వేగవంతం చేయక పోవటం వలన రైతాంగం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటుందన్నారు ప్రభుత్వం మిల్లులకు కేటాయింపులు చేయక ధాన్యం కాంట లు కావటం లేదు దీని వలన రైతులు చాలా ఇబ్బందులు పడుతున్నారు ప్రభుత్వం తక్షణ మే ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలని కొనుగోలు మద్దతు దర కు కొనుగోలు చేయాలని ఐకెపి కేంద్రాల్లో బస్తాల కొరత లేకుండా చూడాలని, అకాల వర్షాల నుండి రైతులు పండించిన పంటలు కొట్టుకుపోకుండా చర్యలు తీసుకోవాలని ఎలాంటి షరతులు లేకుండా ధాన్యం కొనుగోలు చేయాలని ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించినట్లుగా వరికి ధర 500 రూపాయలు బోనస్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లాకార్యదర్శివర్గసభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు మేదరమైట్ల వెంకటేశ్వరరావు, నెమ్మది వెంకటేశ్వర్లు,పార్టీ మండల కార్యదర్శి చందా చంద్రయ్య, జిల్లా కమిటీసభ్యులు దేవర%శీ% వెంకటరెడ్డి, మండల కార్యదర్శి వర్గ సభ్యులు వీరబోయిన వెంకన్న, బచ్చులకూర స్వరాజ్యం, విజయలక్ష్మి, ఎస్కే సైదా, డి స్టాలిన్ రెడ్డి,బి ఉపేందర్, బి కృష్ణారెడ్డి, మండవ వెంకటాద్రి, సతీష్,పిచ్చయ్య, అనంతు గురవయ్య, పాల్గొన్నారు.

# ఘనంగా జరిగిన స్వపరిపాలన దినోత్సవ వేడుకలు

**ముఖ్యఅతిథిగాహాజరైనమండల విద్యాధికారి వెంకటేశ్వర్లు**

మునగాల ప్రతినిధి నీలగిరివార్త: నవంబర్ 14



మునగాల:మండలంలోని సాయి గాయత్రి విద్యాలయలో నేడు నవంబర్ 14 చాచా నెహ్రూ జయంతి సందర్భంగా స్వపరి పాలన దినోత్సవవేడుకలు ఘనంగాజరిగాయి, పాఠ శాలలో 5వ తరగతి నుండి8 వ తరగతివరకుఉన్న విద్యార్థిని విద్యార్థులు,ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులుగా వ్యవహరించి,విద్యార్థులకు పాఠాలుబోధించారు, ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థిని విద్యార్థులు చూడముచ్చటైన దుస్తుల వేసుకొని కన్నులకింపుగా కనపడేటట్లు తయారై విద్యార్థులకు చాలా చక్కగా పాఠాలు బోధించారు ఈ సందర్భంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థిని విద్యార్థులకు వారిని చక్కగా తయారు చేసి పంపించిన వారి తల్లిదండ్రులకు ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేసినందుకు పాఠశాల ప్రిన్సిపల్ ఆర్వపల్లి శంకర్, ధన్యవాదాలు తెలియజేస్తూ ఇలాంటి కార్యక్రమాలు మరెన్నో జరుపుతామని మీ అందరి సహాయ సహకారాలు మాకు అందాలని తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు చిన్నారులకు బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ ఉపాధ్యాయులు కూడా కార్యక్రమంలో పిల్లలకు సహకరించి కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు వారికి కూడాధన్యవాదాలు తెలియజేశారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మండల విద్యాధికారి వెంకటేశ్వర్లు, విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ వారికి బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ ఇంత చిన్న వయసులో ఇలాంటి కార్యక్రమాల్లో పాల్గొని ఉపాధ్యాయులుగా విద్యా బోధన చేయడం మంచి శుభ పరిమాణం అని వారి భవిష్యత్తు చాలా అద్భుతంగా ఉంటుందని వారిని కొనియాడారు.

# ఎం ఎన్ విద్యా మందిర్ స్కూల్లో ఘనంగా బాలల దినోత్సవం

**అలరించిన సంస్కృతిక కార్యక్రమాలు**

**చిన్నారులతో దేశ నాయకుల వేషధారణ**

**ఆధ్యాంతం సందడి చేసిన విద్యార్థినీ విద్యార్థులు**

**అబ్బురపరిచిన విద్యార్థుల నృత్య ప్రదర్శన**

**సంతోషాన్ని వ్యక్తం చేసిన తల్లిదండ్రులు**

**చూపరులను ఆకట్టుకున్న నృత్య ప్రదర్శన**

**చదువుతోపాటు సాంస్కృతిక దేశభక్తి స్వయం శక్తిపై అవగాహన**







దేవరకొండ నీలగిరి వార్త

పాఠశాల తరగతి గదినుండే విద్యార్థుల్లో దాగి ఉన్న విజ్ఞానాన్ని వెలికి తీసి విద్యార్థుల ఉన్న స్థితి కోసం పాటుపడడానికి అనునిత్యం పాఠశాల ఉపాధ్యాయులు కృషి చేస్తారని ఎంఎన్ విద్యాసంస్థల చైర్మన్ పాఠశాల కరస్పాండెంట్ పాలోజు నరేష్ చారి తెలిపారు. నవంబర్ 14 బాలల దినోత్సవం పురస్కరించుకొని దేవరకొండ మండలంలోని మైనంపల్లి మెయిన్ రోడ్డుపై ఉన్నటువంటి పాఠశాలలో బాలల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారుల నృత్య ప్రదర్శన సాంస్కృత కార్యక్రమాలు అబ్బురపరిచాయని ఆయన తెలిపారు. ప్రతి విద్యార్థి విద్యతో పాటు సాంస్కృతిక సామాజిక కార్యక్రమాల వైపు పాఠశాల ఉపాధ్యాయ బృందం కృషి చేస్తుందని పేర్కొన్నారు. చిన్నారుల నృత్య ప్రదర్శనను చూడ్డానికి తల్లిదండ్రులు సైతం పాఠశాలకు చేరుకొని తమ చిన్నారులను తీర్చిదిద్దడంలో పాఠశాల చేస్తున్న కృషిని అభినందిస్తున్నట్లు తెలిపారు. గ్రామీణ ప్రాంతాలలో సైతం నాణ్యమైన కార్పొరేట్ స్థాయి విద్యను అందిస్తూ సామాన్య ప్రజలకు సైతం విద్య చేరువ చేయడం కోసం తమ సంస్థ కృషి చేస్తుందని ఆయన పేర్కొన్నారు. విద్యా ప్రాధాన్యత పెరిగిందని దీనితోపాటు తల్లిదండ్రులు సైతం విద్యను అందించేందుకు ఆసక్తి చూపిస్తున్నారని తెలిపారు. ప్రతి సంవత్సరం ఇదే తరహాలో నవంబర్ 14 బాలల దినోత్సవాన్ని నిర్వహిస్తామని తెలిపారు .ఈ కార్యక్రమంలోఎమ్ ఎన్ విద్యా సంస్థల చెర్మెన్ పాఠశాల కరస్పాండెంట్ పాలోజు నరేశ్ చారి. ప్రిన్సిపాల్ హర్షవర్ధన్, పాఠశాల ఉపాద్యాయుని ఉపాధ్యాయులు, స్కూల్ ఇంచార్జ్ వినయ్, శ్రీరాములు డాన్స్ మాస్టర్ కొండల్ ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థినీ విద్యార్థుల పాల్లోన్నారు.

# లగచర్లలో కలెక్టరు పై దాడి చేసిన వారిపై చర్యలు తప్పవు



**దాడి చేసిన వారితో పాటు వారిని ప్రోత్సాహించిన బిఆర్ ఎస్ నాయకులను వదిలిపెట్టేది లేదు**

**తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు**

నీలగిరి వార్త, సూర్యాపేట టౌన్:-

కెటిఆర్ నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడాలని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు అన్నారు. కెటిఆర్ దోచుకున్నది, దాచుకున్నది బయటకు తీస్తామని అన్నారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలోని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు గురువారం నాడు జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు కెసిఆర్ కెటిఆర్ ఆస్తులెంత, ఇప్పుడు ఆస్తులెంత తెలియజేయాలని డిమాండ్ చేశారు. పదేళ్ల బిఆర్ ఎస్ ఫాసిస్ట్ పాలనలో దళితులు, ఆదివాసిలను బెదిరించి భూములను ఆక్రమించారని అన్నారు. కెసిఆర్, కెటిఆర్, వారి బంధువులు తెలంగాణ ను దోచుకున్నారని ఆయన అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు లో పెద్దఎత్తున అవినీతి జరిగిందని, మేడిగడ్డ ప్రాజెక్టు ఎందుకు కుంగిపోయిందో కెటిఆర్ ప్రజలకు చెప్పాలని అన్నారు. కొడంగల్ నియోజకవర్గం లగచర్లలో ఫార్మసీ కంపెనీ ఏర్పాటు కోసం భూసేకరణ జరిగే సమయంలో ఏర్పాటు చేసిన రైతుల సమావేశంలో బిఆర్ ఎస్ పార్టీ కి చెందిన నాయకులు రైతుల వేషంలో జిల్లా కలెక్టర్, ఇతర అధికారుల మీద దాడులు చేయడం అత్యంత దారుణమని అన్నారు. బిఆర్ ఎస్ పాలనలో కుటుంబ సభ్యుల ఫోన్లను కూడ ట్యాపింగ్ చేశారని, బిఆర్ ఎస్ నాయకుల అక్రమాలపై చట్ట ప్రకారం చర్యలు చేపడుతామని అన్నారు. లగచర్ల సంఘటనకు భాధ్యులైన వారిపై చట్టపరంగా చర్యలు చేపడతామని, రైతులను రెచ్చగొట్టి దాడులు చేసిన వారిని పోలీసులు అరెస్టు చేస్తున్నారని ఆయన అన్నారు. ఈ సమావేశంలో డిసిసి అధ్యక్షులు, రైతు సంక్షేమ కమీషన్ సభ్యులు చెవిటి వెంకన్న యాదవ్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు అంజద్ అలి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్, పలువురు నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా ది.మునగాల పబ్లిక్ స్కూల్ స్వపరిపాలన దినోత్సవ వేడుకలు

**విద్యార్థిని విద్యార్థులు ఉన్నత శిఖరాలకు ఎదగాలి"పాఠశాలచైర్మన్ గడ్డం లింగయ్య"**



మునగాల ప్రతినిధి నీలగిరివార్త: నవంబర్ 14

మునగాల: మండలంలోని భారత ప్రథమ ప్రధాని జవహర్లాల్ నెహ్రూ జన్మదిన పురస్కరించుకొని బాలల దినోత్సవం సందర్భంగా మునగాల పబ్లిక్ స్కూల్ నందు, సోపరిపాలన దినోత్సవం నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా యు.ఎస్.ఎస్.ఫార్మా ఎనాల్టిక్స్, అధినేత క్రాంతి కుమార్, హాజరై విద్యార్థిని విద్యార్థులకు బాలల దినోత్సవ ప్రాముఖ్యతను తెలియపరచి సమ్మె టు ఎగ్జామ్ 1 తరగతుల వారీగా ప్రథమ, ద్వితీయ, ఫలితాలు సాధించిన విద్యార్థులకు ప్రైజ్ మనీ అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో విద్యాశాఖమంత్రిగా ఎం విశాల్, ఎమ్మెల్యే గా ఆర్ మనస్విని, డీఈవోగా ఎస్, జ్ఞాన సుశీల, జిల్లా కలెక్టర్ గా భవ్య శ్రీ, వీరితోపాటు ఉపాధ్యాయులు %ఛ% ఉపాధ్యాయులకు బహుమతులు అందజేశారు, ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ గడ్డం లింగయ్య, పాఠశాల ప్రిన్సిపల్ ఎం వీరయ్య, ఉపాధ్యాయులు చందా సైదబాబు, నరేష్, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు,పాఠశాలసిబ్బంది పాల్గొన్నారు.

# రేపాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగాతనిఖీ చేసిన డిఎంహెచ్వో కోటాచలం

మునగాల ప్రతినిధి నీలగిరివార్త: నవంబర్ 14



మునగాల: మండలపరిధిలో రేపాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని డి ఎం హెచ్ ఓ కోటాచలం ఆకస్మికంగా తనిఖీ చేశారు, వైద్యులు సకాలంలో హాజరై ఆసుపత్రికి వచ్చిన రోగుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని డిఎంహెచ్వో కోటాచలం అన్నారు, గురువారం మునగాల మండలం రేపాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేశారు,ఆసుపత్రిలో పరిసరాలను పరిశీలించారు,ఆస్పత్రులు పలు అధికారులను పరిశీలించారు, ఈ కార్యక్రమంలో ఆయన వెంట ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్, డాక్టర్ వినయ్ కుమార్ పంచాయతి సెక్రటరీ బ్రహ్మారెడ్డి, స్టాఫ్ నర్స్ సునీత, తదితరులు ఉన్నారు.

# వసతి గృహ బాలికలకు కాస్మెటిక్ మిస్ చార్జీలు పెంచడం పట్ల ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు

**ఎస్ ఎస్ డి డి కళాశాల వసతిగృహం విద్యార్థినిలు**



దేవరకొండ నీలగిరి వార్త

తెలంగాణ వ్యాప్తంగా సంక్షేమ హాస్టల్లో విద్యను అభ్యసించే విద్యార్థులకు కాస్మెటిక్స్ మెస్ చార్జీలు పెంచడం పట్ల గురువారం దేవరకొండ ఎస్ ఎస్ డి డి కళాశాల వసతిగృహం విద్యార్థినిలు దేవరకొండ హెచ్ డబ్ల్యు ఓ రుణాదేవి ఆధ్వర్యంలో ఎమ్మెల్యేను ఘనంగా శాలువాతో సన్మానించి కృతజ్ఞతలు తెలియజేశారు.

# శ్రీశ్రీశ్రీ భక్త మార్కండేయ స్వామి దేవాలయంలో కార్తీకమాసం దీపోత్సవం

దేవరకొండ నీలగిరి వార్త



దేవరకొండ పట్టణంలోని ఉప్పు వాగు వద్ద గల శ్రీ శ్రీ శ్రీ భక్త మార్కండేయ స్వామి దేవాలయంలో కార్తీక మాసం సందర్భంగా మంగళవారం కార్తీక దీపం కా ం్ య ( క్ వ ా ని ్ నిర్వహించినట్లు ఆలయ అధ్యక్షులు వనం జగదీశ్వర్, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉదయం స్వామివారికి అర్చనలు అభిషేకాలు నిర్వహించినట్లు పేర్కొన్నారు .అనంతరం సాయంత్రం 6 గంటలకు దేవాలయ ప్రాంగణం వద్ద ఆకాశ దీపోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి భారీ స్పందన వస్తుందని మహిళలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొంటూ విజయవంతం చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ప్రతిరోజు మాసమంతా ఆకాశ దీపతో కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రావిరాల రాజరత్నం అరుణ, పులిజాల వెంకటేశ్వర్లు స్వాతి పున్న వెంకటేష్ నేత, ఆలయ అర్చకులు రవి స్వామి, తదితరులు పాల్గొన్నారు.

# నిరాడంబరంగా మంత్రి తుమ్మల జన్మదిన వేడుకలు: కాంగ్రెస్ కార్పొరేటర్లు



ఖమ్మం బ్యూరో నీలగిరి వార్త

ఖమ్మం: ఈనెల 15వ తారీఖున రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు జన్మదిన సందర్భంగా ఎటువంటి హడావుడి చేయొద్దని నిరాడంబరంగా వేడుకలు జరపాలని ఖమ్మం నగర డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహార, కార్పొరేటర్లు కమర్థపు మురళి, రాపర్తి శరత్, సైదులు నాయక్ కోరారు. గురువారం ఖమ్మం లోని మంత్రి తుమ్మల క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడారు. ఇదే అంశంపై ఇప్పటికే మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తన అభిమానులకు, కాంగ్రెస్ కార్యకర్తలకి కీలక విజ్ఞప్తి చేశారని గుర్తు చేశారు. 40 సంవత్సరాల మంత్రి రాజకీయ జీవితంలో జిల్లా సమగ్ర అభివృద్ధి తో పాటు రాష్ట్ర అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేశారని తెలిపారు. సామాజిక కార్యక్రమాలు, ఇతర సేవలపై దృష్టి సారించాలన్నారు. ఫ్లెక్సీలు ఏర్పాటు చేయటం కేక్ కటింగ్ లాంటి కార్యక్రమాలు నిర్వహించవద్దని కార్పొరేటర్లు కోరారు. సమావేశంలో కార్పొరేటర్ నీరజ, ఇతర పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# యస్.బి.ఐ.టి. తో బహుళజాతి సంస్థ హనీవెల్ అవగాహనా ఒప్పందం



ఖమ్మం బ్యూరో నీలగిరి వార్త

ప్రముఖ అంతర్జాతీయ సంస్థ హనీవెల్‌తో తమ కళాశాల అవగాహనా ఒప్పందం కుదుర్చుకున్నట్లు కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ తెలియజేసారు. హైదరాబాదులో గురువారం ఐ.సి.టి. అకాడమీ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన బ్రిడ్జ్ సదస్సులో ఈ మేరకు ఒప్పంద ప్రతాన్ని అందుకున్నారు. ఈ యమ్.ఒ.యు. ద్వారా అత్యాధినిక కోర్సుల పై తమ విద్యార్థులకు శిక్షణను అందిస్తారని వారు తెలిపారు. తమిళనాడుకు చెందిన ఐ.సి.టి. అకాడమీ వారి ఆధ్వర్యంలో ప్రతి ఏటా నిర్వహించే బ్రిడ్జ్ సదస్సుకు బహుళజాతి కంపెనీలు మరియు రాష్ట్రానికి చెందిన వివిధ అనుబంధ కళాశాలలు సంయుక్తంగా పాల్గొంటాయని, ప్రతిభ కనబరచిన కళాశాలలకు అందించే సెంటర్ ఆఫ్ ఎక్సెలెన్స్ ను తమ కళాశాల అందుకున్నట్లు కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా|| జి. ధాత్రి తెలిపారు. హనీవెల్ స్టూడెంట్ యమపవర్మెంట్ ప్రోగామ్ లో భాగంగా అడ్వాన్స్డ్ ఐటి స్కిల్స్ శిక్షణే ధ్యేయంగా నిర్వహించే ఈ కార్యక్రమంలో ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్, జనరేటివ్ ఏ.ఐ., క్లౌడ్ కంప్యూటింగ్ వంటి అత్యాధునిక కోర్సులపై అవగాహనా కల్పిస్తామని వారు తెలిపారు. తమిళనాడు ఐ.టి. శాఖామంత్రి పళనివేల్ త్యాగరాజన్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ప్రతిష్టాత్మకమైన సెంటర్ ఆఫ్ ఎక్సెలెన్స్ అందుకోవటం తమ కళాశాలకు గర్వకారణమని కళాశాల ప్రిన్సిపల్ డా|| జి. రాజ్ కుమార్ తెలిపారు. రానున్న రోజులలో ఐ.సి.టి. అకాడమీ మరియు హనీవెల్ వారి సహకారంతో జరిగే శిక్షణా కార్యక్రమాల వల్ల తమ విద్యార్థులు బహుళజాతి కంపెనీల ప్లేస్మెంట్స్కు సిద్ధపడతారని వారు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో ఐ.సి.టి. అకాడమీ అడిషినల్ ఛీఫ్ సెక్రటరీ కుమార్ జయంత్, సి.ఇ.ఒ. వి. శ్రీకాంత్, స్టేట్ హెడ్ గోపాల్, రిలేషన్ షిప్ మేనేజర్ షేక్ గౌస్ పాషా తదితరులు పాల్గొన్నారు.

# రేవంత్ రెడ్డి ఏడాది పాలనపై మావోయిస్టుల సంచలన ప్రకటన

## ఇది బుల్డోజర్ పాలన మావోయిస్ట్ అధికార ప్రతినిధి జగన్ పేరుతో లేఖ

బ్యూరో ఛీఫ్ నీలగిరివార్త



రేవంత్ రెడ్డి ఏడాది పాలనపై మావోయిస్టులు సంచలన ప్రకటన చేశారు. ఈ మేరకు లేఖ విడుదల చేశారు. మావోయిస్ట్ అధికార ప్రతి నిధి జగన్ పేరుతో లేఖ విడుదల అయింది. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఒక సంవత్సరం కాలం గడిచింది. సంవత్సర కాల కాంగ్రేస్ పాలనలో ప్రజలకు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి కార్పోరేట్ల ప్రయోజనాల కోసం దూకుడుగా పని చేస్తుందన్నారు జగన్. పౌర ప్రాధమిక హక్కులను, జీవించే హక్కును కాల రాస్తున్నది. రాష్ట్రాన్ని కార్పోరేట్లకు కట్టపెట్టడానికి ఆర్థిక అభివృద్ధి పేరుతో సులభతర వాణిజ్య విధానం అమలు చేస్తూ కార్పోరేట్ సంస్థల విస్తృత పెట్టుబడులను ఆహ్వానిస్తున్నారని ఫైర్ అయ్యారు. ప్రత్యేక విభాగాలను ఏర్పర్చి వాటికి విస్తృత అధికారాలను కట్టబెట్టి బుల్డోజర్ల పాలన కొనసాగిస్తున్నారని ఆగ్రహించారు. మూసీ నదిని పర్యాకటక కేంద్రంగా అభివృద్ధి చేస్తామని చారిత్రక కట్టడాలను నిర్మించడానికి దేశీ, విదేశీ కార్పోరేట్ల వేల కోట్ల పెట్టుబడులను ఆహ్వానించాడని ఫైర్ అయ్యారు. మూసి నది ప్రాంతంలో నివసిస్తున్న ప్రజలకు స్వేచ్ఛమైన తాగు నీరును అందించడానికి పరిశుభ్రత చర్యలు చేపట్టడంలేదని మండిపడ్డారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో స్క్రీనింగ్ క్యాంప్

## లయన్స్ క్లబ్ అధ్యక్షులు డాక్టర్ బొల్లికొండ

ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి నవంబర్ 14:



ప్రపంచ షుగర్ వ్యాధి దినోత్సవం సందర్భాన్ని పురస్కరించుకొని ఖమ్మం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గురువారం స్థానిక సర్దార్ పటేల్ స్టేడియంలో స్క్రీనింగ్ క్యాంప్ నిర్వహించారు. స్టేడియంలో ఉదయం వేళ వ్యాహాళికి వచ్చిన సీనియర్ సిటిజన్స్ కోసం ఈ క్యాంపు నిర్వహించారు. ఉదయం 6 గంటల నుండి 8 గంటల వరకు దాదాపు 237 మందికి షుగర్ బిపిల నిర్ధారణ పరీక్షలు చేశారు. బిపి, షుగర్ ఉన్నంత మాత్రాన ఎంత మాత్రం దిగులు చెందవద్దని లయన్స్ క్లబ్ అధ్యక్షులు డాక్టర్ బొల్లికొండ శ్రీనివాసరావు అన్నారు. షుగర్ ను అదుపులో పెట్టుకొని మరింత ఆరోగ్యముతులుగా జీవించాలన్నారు. సమస్యలు ఏవైనా ఎదురైనప్పటికీ తీవ్రంగా స్పందించవద్దని, తేలికగా తీసుకొని కొట్టి పారేయాలన్నారు అప్పుడే బీపీ కంట్రోల్ లో ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ కార్యదర్శి గెల్లా శ్రీరామ్, లయన్ డిపిసి రావు, లయన్స్ విశ్వేశ్వర రావు, దుర్గా నాగేశ్వరరావు, వి వెంకయ్య, జనార్ధన రావు, కృష్ణమూర్తి, మర్రి వెంకటేశ్వరరావు, ల్యాబ్, నర్సింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ బాల్యాన్ని సంపూర్ణంగా ఆస్వాదించాలి

**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**పిల్లలు జంక్ ఫుడ్ మానివేయాలి, పౌష్టికాహారం మాత్రమే తీసుకోవాలి**

**బాలసదనంలో నిర్వహించిన బాలల దినోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్**





ఖమ్మం బ్యూరో నీలగిరి వార్త

ప్రతి ఒక్కరూ తమ బాల్యాన్ని సంపూర్ణంగా ఆస్వాదిస్తూ, లక్ష్యం నిర్దేశించుకొని మంచిగా చదివి ఉన్నతంగా ఎదగాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్, స్థానిక బాల సదనంలో నిర్వహించిన బాలల దినోత్సవ కార్యక్రమంలో భాగంగా పండిట్ జవహర్ లాల్ నెహ్రూ చిత్రపటానికి పూల మాలలు వేసి, పిల్లలతో కలిసి కేక్ కట్ చేసి, వేడుకలో పాల్గొని పిల్లలతో సరదాగా గడిపారు. బాలల దినోత్సవం సందర్భంగా చిన్న పిల్లలు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలను కలెక్టర్ ఆసక్తితో తిలకించి, వారిని అభినందించి, బాలల దినోత్సవం సందర్భంగా పిల్లలకు విద్యకు సంబంధించిన ప్రత్యేక బహుమతులను అందజేశారు. ఒక కుటుంబ సభ్యునిలాగ, బంధువులాగా తమకు ప్రత్యేకమైన తీపి జ్ఞాపకాలను అందిస్తున్న జిల్లా కలెక్టర్‌కు జీవితాంతం కృతజ్ఞతగా ఉంటామని పిల్లలు తెలిపారు. పిల్లలందరూ వారి అనుభూతులను వ్యాస రూపంగా వ్రాసిన లేటర్లను అల్బమ్ గా తయారు చేసి కలెక్టర్ కు అందించారు. ఇది నా గొప్ప బహుమతి అని కలెక్టర్ పిల్లలను ప్రశంసించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, భారతదేశ తొలి ప్రధాని పండిట్ జవహర్ లాల్ నెహ్రూ గారికి చిన్న పిల్లలు అంటే చాలా ఇష్టమని, వారి పుట్టిన రోజు నాడు ఆయన జ్ఞాపకార్థం మన దేశంలో బాలల దినోత్సవం నిర్వహిస్తామని అన్నారు. మానవ జీవితంలో బాల్యం చాలా అపూర్వమని, ప్రస్తుత పిల్లల ఆలోచన తీరు చాలా ముందుగా ఉందని అన్నారు. ప్రపంచంలో వచ్చే కొత్త, కొత్త ఆలోచనలు పిల్లల నుంచే వస్తున్నాయని కలెక్టర్ తెలిపారు. పిల్లలు మంచి ఆహారం తీసుకోవాలని, జంక్ ఫుడ్‌కు దూరంగా ఉండాలని, పెద్దల మాటలు వినాలని అన్నారు. ప్రతిరోజు పిల్లలు కొంత సమయం ఆడుకోవాలని, పాఠశాలలో చెప్పిన పాఠాలు ఒకసారి పునరావృతం చేసుకోవాలని అన్నారు. ఇంటర్ సెకండ్ ఇయర్ చదువుతున్న వారు తరువాత ఏ కళాశాలలో గ్రాడ్యుయేషన్ చదివేందుకు సీటు సాధించాలో లక్ష్యం నిర్దేశించుకుని చదవాలని కలెక్టర్ సూచించారు. పోటీ పరీక్షల్లో మంచి ర్యాంకు సాధిస్తే ఉత్తమ కళాశాలలో చదివేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు జిల్లా యంత్రాంగం తరుపున చేస్తామని కలెక్టర్ తెలిపారు. పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే విద్యార్థులకు అవసరమైన పుస్తకాలు, డైట్, ఆహారం అందించాలని అన్నారు. బాల సదనంలోని పిల్లలకు వైజాగ్ కు ఒక టూర్ ఏర్పాటు చేస్తామని, దీనికి సంబంధించి ప్రణాళిక తయారు చేసుకోవాలని అన్నారు. బాలల దినోత్సవం నేపథ్యంలో పిల్లలకు అమరన్ సినిమా తీసుకుని వెళ్ళాలని, థియేటర్‌కు పిల్లల తరలింపు సమయంలో జాగ్రత్తలు పాటించాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా సంక్షేమ అధికారి కె. రాంగోపాల్ రెడ్డి, జిల్లా బాలల సంరక్షణ అధికారిణి విష్ణువందన, బాల సదనం అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# విస్తృతంగా వివిసి ట్రస్ట్ వారి సేవా కార్యక్రమములు







ఖమ్మం బ్యూరో నీలగిరి వార్త

ఖమ్మం నగరంలో గురువారం వంకాయలపాటి కీర్తి శేషులు వెంకట రమణప్రసాద్ 61వ జయంతిని పురస్కరించుకొని వివిసి గ్రూప్ మరియు వివిసి ట్రస్ట్ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమములు నిర్వహించారు. ముందుగా వివిసి గార్డెన్ లో కీర్తి శేషులు శ్రీ వెంకట రమణప్రసాద్ చిత్రపటానికి పూలమాలలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. సుమారు 60 మంది వరకు వివిసి ఉద్యోగులు, వివిసి రాజా ఫ్యామిలీ మెంబెర్స్ ఖమ్మం గవర్నమెంట్ హాస్పిటల్ బ్లడ్ నిధి కి బ్లడ్ డొనేట్ చేయడం జరిగినది. ఈ సందర్భంగా వివిసి గ్రూప్ ఉద్యోగులందరికీ వివిసి గార్డెన్ లో భోజన ఏర్పాట్లు ఘనంగా చేయడం జరిగినది. ఈ సమదర్భంగా వివిసి మరియు వివిసి ట్రస్ట్ అధినేత శ్రీ వంకాయలపాటి వెంకట రాజేంద్ర ప్రసాద్ ( వివిసి రాజా ) మాట్లాడుతూ మా అన్న అయిన వెంకటరమణప్రసాద్ జయంతి ని ప్రతిసంవత్సరం మా వివిసి మరియు విఆర్‌పి ఉద్యోగుల సమక్షంలో జరుపుకొనుట మాకు ఎంతో ఆనందదాయకమని అన్నారు. రమణప్రసాద్ కూడా నిరంతరం ఉద్యోగులతో కలసి మెలసి ఉండేవారనీ, ఉద్యోగులను కుటుంబ సభ్యులుగా భావించే వారనీ అన్నారు. మా అన్న కుమారులు అయిన శ్రీ వికాస్ చౌదరి %ఒ% విక్రమాదిత్య లు తండ్రికి తగ్గ తనయులు గా బిజినెస్ రంగం లో రాణిస్తూ, తండ్రికి తగ్గ తనయులు గా నిరూపిస్తున్నారని అన్నారు. వారి ఇద్దరికీ నా అసిస్సులు, అండదండలు ఎల్లప్పుడు ఉంటాయని అన్నారు. ఈ సందర్భంగా రమణప్రసాద్ జయంతి ని ప్రతి సంవత్సరం లాగే ఈ 61 వ జయంతికి కూడా ఖమ్మం లో చివరి క్షణంలో పార్థివదేహాన్ని ఇంటికి తీసుకెళ్ళడానికి ఇబ్బంది పడుతున్న ప్రజల కోసం మా వివిసి ట్రస్ట్ ద్వారా ఉచిత సేవ కొరకు మన ఖమ్మం గవర్నమెంట్ హిస్పిటల్ కి సుమారు ఐదు లక్షల విలువైన ఒక మార్చురీ వాహనం ను ఫారెనెక్స్ విభాగం హెచ్ఓడి శ్రీ రాథోడ్ కి అందచేశారు. మరియు నిరుపేద కుటుంబాలకు 10,000 విలువ చేసే నూతన వస్త్రాలు వివిసి డైరెక్టర్స్ వీరేన్ చౌదరి, వికాస్ చౌదరి, విక్రమాదిత్య చేతుల మీదుగా అందచేయటం జరిగినది. అలాగే ఖమ్మం శివారు చినతండా మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఒకటి నుండి ఐదు వరకు చదువుతున్న విద్యార్థులందరికి %=ం%.15000 విలువ చేసే స్కూల్ బాగ్స్, పుస్తకాలు, పలకలు, పెన్నులు, బలపాలు మొదలగునవి అందజేశారు. ఈ సమదర్భంగా వివిసి ట్రస్ట్ చైర్మన్ శ్రీ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతు ఈ రోజు స్కూల్ పిల్లలు రేపటి భవిష్యత్తుకు మార్గదర్శులు అని అన్నారు. ఈ రోజు నుండి మా వివిసి ట్రస్ట్ ఈ స్కూల్ ని దత్తత తీసుకుంటుంది అని అన్నారు. ఈ నెల 25 వ తారీఖు కల్ల ఈ ప్రాథమిక పాటశాల పిల్లలందరికి ఉచితంగా ప్రతి విద్యార్థికి రెండు జతల యూనిఫాం లు కుట్టి ఇస్తామని, మరల 25వ తారీఖున మళ్ళా వచ్చి మీతో కలసి క్లాస్ లో కూర్చుంటానని పిల్లలతో అన్నారు. ఈ కార్యక్రమములో వీవీసీ గ్రూప్ డైరెక్టర్లు శ్రీ వికాస్ చౌదరి, వీరేన్ చౌదరి, విక్రమాదిత్య, వివిసి ట్రస్ట్ ద్రౌపతి మరియు వంకాయలపాటి వారి కుటుంబ సభ్యులు, స్కూల్ హెడ్ మాస్టర్ రామచంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# వికారాబాద్ కలెక్టర్ పై దాడి హేయమైన చర్య



**వీఆర్వోల సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు గరికె ఉపేంద్ర రావు**

**వీఆర్వో వ్యవస్థను విధ్వంసం చేసిన ఫలితమే ఈ ఘటనలు..**

**లగచర్ల దాడిని నిరసిస్తూ ఖమ్మం కలెక్టరేట్ ఎదుట ధర్నా**

ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి నవంబర్ 14:

వికారాబాద్ జిల్లా లగచర్లలో కలెక్టర్, అధికారులపై జరిగిన దాడిని ఉద్యోగులే కాకుండా రాజకీయాలకు అతీతంగా అందరూ ఖండించాలని వీఆర్వోల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు గరికె ఉపేంద్ర రావు కోరారు. కలెక్టర్ పై జరిగిన దాడిని నిర సిస్తూ గురువారం రాష్ట్రవ్యాప్తంగా అన్ని కలెక్టరేట్ల ముందు భోజన విరామ సమయంలో నల్లబ్యాడ్జిలు ధరించి నిరసనలు, ధర్నాలు చేపట్టాలని ఉద్యోగులకు జేఏసీ పిలుపునిచ్చారు. ఈ నేపథ్యంలో ఖమ్మం కలెక్టరేట్ వద్ద మధ్యాహ్నం 12 గంటలకు ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాలో పూర్వ విఆర్వోలు సిబ్బంది పాల్గొన్నారు ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర విఆర్వోల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు గరిక ఉపేంద్ర రావు మాట్లాడుతూ. అధికారం లేదనో, అధికారం కోసమో ఉద్యోగులపై దాడికి ప్రేరేపించడం సరైన చర్య కాదన్నారు. హైదరాబాద్లో జరిగిన జేఏసీ అత్యవసర సమావేశంలో తీసుకున్న పలు నిర్ణయాల ప్రకారం గురువారం. రాష్ట్రవ్యాప్తంగా జరిగిన ధర్నాల్లో ఉద్యోగులు, ఉపాధ్యాయులు, కార్మికులు, పెన్షనర్లు, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు, జేఏసీ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని సక్సెస్ చేసిన ప్రతీ ఒక్కరికీ గరికె ఉపేంద్ర రావు కృతజ్ఞతలు తెలిపారు.. "ప్రజలకు, అన్నిపా ర్టీలకు ఉద్యోగులందరూ సమానమే. కానీ అధికారులపై జరిగిన దాడిని ఖండించకపోగా, దాడికి పాల్పడిన వారిని పరామర్శించడం ప్రజాస్వామ్యానికే అవమానకరంగా మారే ప్రమాదం ఉందనీ. ఈ దాడి ఒకరిద్దరు అధికారులపై లేదా రెవెన్యూ శాఖాధికారులపై జరిగిన దాడిగా చూడవద్దనీ, తెలంగాణలోని యావత్‌ఉద్యోగ లోకంపై జరిగిన దాడిగా భావిస్తున్నాం" అని గరికె ఉపేంద్ర రావు చెప్పారు.

**వీఆర్వోల వ్యవస్థ విధ్వంసంతోనే తప్పులు తడకలుగా రికార్డులు గరికె ఉపేంద్ర రావు**

గత బిఆర్ఎస్ ప్రభుత్వం విఆర్ఓలను దొంగలుగా.. దోపిడీదారులుగా చిత్రీకరించి ఏకపక్ష నిర్ణయాలతో ఐదువేల పైచిలుకు ఉన్న విఆర్ఓ ల వ్యవస్థను నిర్దాక్షిణ్యంగా... నిర్దయగా వీఆర్వోల వ్యవస్థను రద్దు చేయడం వల్ల వాటి దుష్ఫలితాలు ఇప్పుడిప్పుడే పల్లెల్లో దర్శనమిస్తున్నాయని విఆర్వోల సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు గరిక ఉపేంద్రరావు స్పష్టం చేశారు. వికారాబాద్ జిల్లాలో జిల్లా పరిపాలన అధికారి కలెక్టర్ పైనే దాడి చేసేందుకు చేసిన ప్రయత్నాలు క్షమించరానివని దాని వెనుక ఎంతటి వారైనా వదిలిపెట్టకూడదని గరికె ఉపేంద్ర రావు డిమాండ్ చేశారు. ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా ఉన్న ఉద్యోగులపై దాడి చేయడం అంటే పరోక్షంగా ప్రభుత్వంపై దాడి చేయడమేనని ఆయన అన్నారు. వీఆర్వో వ్యవస్థ మళ్లీ గ్రామాల్లో ఏర్పడేలా కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలను వీఆర్వోల సంక్షేమ సంఘం స్వాగతిస్తుందని ఆయన అన్నారు. అతి త్వరలో తెలంగాణ రాష్ట్ర ప్రజలకు రైతులకు అన్ని వర్గాల వారికి అందుబాటులోకి రానున్న భూమాత కొత్త ఆర్వో ఆర్ చట్టం ప్రతి ఒక్కరికి మేలు జరుగుతుందని గరికు ఉపేంద్ర రావు ఆశాభావం వ్యక్తం చేశారు.

# ఆర్టీసీ సమస్యలపై డయల్ యువర్ డి ఎం కార్యక్రమం

భద్రాచలం నీలగిరి వార్త :



అనగా 15 నవంబర్ 2024 న సాయంత్రం 5 గంటల నుండి 6 గంటల వరకు డయల్ యువర్ డి ఎం కార్యక్రమం కలదు. ఆర్టీసీ సమస్యల పై మాట్లా డదలచిన వారు ఫోన్ నెంబర్ 9959225 960 సాయంత్రం 5 గంటల నుండి 6 గంటల వరకు ఫోన్ చేయగలరని భద్రా చలం డిపో మేనేజర్ ఒక ప్రకటనలో తెలిపారు.

# సమాజాభివృద్ధి కి నాలుగో స్తంభంలా క్రియాశీల పాత్ర పోషిస్తాం

## ప్రెస్ క్లబ్ ఆఫ్ భద్రాచలం నూతన కార్యవర్గం ఎన్నిక



భద్రాచలం, నీలగిరి వార్త :

సమాజాభివృద్ధికి నాలుగో స్తంభంలా క్రియాశీలక పాత్ర పోషిస్తామని ప్రెస్ క్లబ్ ఆఫ్ భద్రాచలం నూతన అధ్యక్షులు బి వి రమణా రెడ్డి, ప్రధాన కార్యదర్శి సోమరౌతు శ్రీనివాసరావు పేర్కొన్నారు. గురువారం పట్టణంలోని రాఘవ నిలయం ( రెడ్డి సత్రం) లో ప్రెస్ క్లబ్ అఫ్ భద్రాచలం సర్వసభ్య సమావేశం జరిగింది. క్లబ్ ఆధ్వర్యం లో ఇప్పటి వరకు జరిగిన కార్యకలాపాలు గురించి చర్చించారు. క్లబ్ అభివృద్ధికి, విలేకరుల సంక్షేమం గురించి పలు తీర్మానాలు ఆమోదించారు. అనంతరం 11 మంది తో నూతన కార్యవర్గం ను ఏకగ్రీవంగా సభ్యులు ఎన్నుకున్నారు. ప్రెస్ క్లబ్ దినదినాభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు. ప్రెస్ క్లబ్ భద్రాద్రి నూతన కార్యవర్గం ఎంపిక: నూతనంగా ఎన్నికైన కార్యవర్గంలో అధ్యక్షులుగా బి.వి.రమణారెడ్డి , ఉపాధ్యక్షులుగా సోముల గిరి ప్రసాద్, ప్రధాన కార్యదర్శి గా సోమరౌతు శ్రీనివాస రావు, సహాయ కార్యదర్శి గా దుద్దుకూరి జ్ఞానయ్య, కోశాధికారిగా వై. దుర్గా ప్రసాద్ రెడ్డి ఎన్నికయ్యారు. కార్యవర్గ సభ్యులు గా. యర్రంశెట్టి కృష్ణ, శ్రీ శ్రీ, కిరణ్, రంజిత్, దిలీప్ కుమార్, కాటా సత్యం ఎన్నికయ్యారు. క్లబ్ నిర్వహణ, అభివృద్ధికి గాను కోదూరి సత్యనారాయణ, జె వి రత్నం, తోకల నాగేశ్వర రావు లను క్లబ్ గౌరవ సలహా దారులుగా నియమించారు.

ఈ సమావేశంలో ముబగాపు ఆనంద్ కుమార్, పిల్లి రాజు సత్యానంద్, దుర్గారెడ్డి, చైతన్య వెంకట్ జగన్ ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

## అగోరి మాత చేస్తున్న ధర్మపోరాటంకు మద్దతు తెలిపి ఆఫీస్ కు స్వాగతం పలికిన మొగుళ్ళపల్లి ఉపేందర్ గుప్తా.



నీలగిరి వార్త హైదరాబాద్:-

జాతీయ ఫిలిం సెన్సార్ బోర్డ్ సభ్యులు మొగుళ్లపల్లి ఉపేందర్ గుప్తా అగోరిమాతను ఉపేందరు గుప్తా ఆఫీస్ కు ఆహ్వానించడం జరిగింది. ఈ సందర్భంగా మొగుళ్ళపల్లి ఉపేందరు గుప్తా మాట్లాడుతూ అఘోరీ మాత చేస్తున్న హిందూ ధర్మ పోరాటంకు గోవు హత్యకు వ్యతిరేకంగా చేసిన పోరాటంకు హిందూ ఆలయాల పరిరక్షణకు తన వంతు సహాయ సహకారాలు అందజేస్తామని తెలియజేయడం జరిగింది.

## అంగన్వాడి స్కూల్‌లలో ఘనంగా బాలల దినోత్సవం




నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

వేములవాడ ఐసిడిఎస్ సిడిపిఓ సౌందర్య ఆదేశాలను వేములవాడ సెక్టర్ పరిధిలోని అన్ని అంగన్వాడి సెంటర్లలో ఘనంగా బాలల దినోత్సవం వేడుకలు నిర్వహించారు వేములవాడ పట్టణం మార్కండేయ నగర్ అంగన్వాడి కేంద్రంలో చిన్న పిల్లలే టీచర్ ఆయమ్మ గా బాలల దినోత్సవం నిర్వహించారు పిల్లలకు కథలు ఆటలు పాటలు ఆడుతూ పాడుతూ నిర్వహించుకుంటూ చాక్లెట్లు పంచుకొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు బోయిన్పల్లి మండలం బూరుగుపల్లి దుండ్రపల్లి అంగన్వాడి కేంద్రాలలో బాలల దినోత్సవం కార్యక్రమం నిర్వహించు కున్నారు ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు కే జ్యోతి రాజేశ్వరి సరిత మిగిత అందరు టీచర్లు కార్యక్రమం నిర్వహించారు.

## వేములవాడ ఆలయాన్ని అత్యంత ప్రాధాన్యతతో అభివృద్ధి చేయాలి

వేములవాడ ఆలయ మాస్టర్ ప్లాన్‌ను సమీక్షించిన తెలంగాణ దేవాదాయ అటవీ పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ



నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

చారిత్రాత్మకమైన వేములవాడ ఆలయాన్ని భవిష్యత్తు తరాల కోసం పరిరక్షించే మరియు అభివృద్ధి చేసే ప్రయత్నంలో తెలంగాణ దేవాదాయ అటవీ మరియు పర్యావరణ శాఖ మంత్రి హైదరాబాద్ లోని సచివాలయంలో కొండా సురేఖ నేతృత్వంలో గురువారం విస్తృత సమీక్షా సమావేశం జరిగింది. సమీక్షా సమావేశంలో బీసీ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ఎండోమెంట్ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్ తదితరులు పాల్గొన్నారు.

## వాణి విద్యాలయం హై స్కూల్ లో ఘనంగా బాలల దినోత్సవం



నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

వేములవాడ పట్టణంలో వాణి విద్యాలయం హై స్కూల్ లో ఘనంగా బాలల దినోత్సవ నిర్వహించారు పిల్లలే ఉపాధ్యాయులై బోధించడం జరిగింది వివిధ సాంస్కృతక కార్యక్రమలు నిర్వహించారు అనంతరం వారికి వివిధ బహుమతులు బహుకరించి వినోద కార్యక్రమాలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో పాఠశాల రెస్పాండెంట్ బద్ధం అనంత్ పిల్లి మహేష్ పాఠశాల ప్రిన్సిపల్ బత్తిని రాము ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆత్మహత్య సమస్యలకు పరిష్కారం కాదు జీవించి సాధించాలి

-కార్మికుల మనోధైర్య సదస్సులో ప్రముఖ సైకాలజిస్ట్ పున్నంచందర్ పిలుపు.





నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో మైండ్ కేర్ అండ్ కౌన్సిలింగ్ సెంటర్ ప్రభుత్వ సాధారణ వైద్యశాల ఆధ్వర్యంలో సిరిసిల్ల లోని గణేష్ నగర్ లోని కార్మికులకు ప్రముఖ సైకాలజిస్ట్ కె.పున్నంచందర్ మనోధైర్య సదస్సును నిర్వహించారు ఈ సందర్భంగా పున్నంచందర్ మాట్లాడుతు ఆత్మహత్య సమస్యలకు పరిష్కారం కాదని మనోధైర్యంతో సమస్యలను అధిగమించే ప్రయత్నం చెయ్యాలని అన్నారు ప్రభుత్వం అండగా ఉందని తెలుపుతు వస్త్ర పరిశ్రమ బాగు కోసం కార్మికులకు నిరంతరం పని కల్పించేందుకు కృషి చేస్తుందని అన్నారు మానసిక సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా వెను వెంటనే పరిష్కరించుకునే ప్రయత్నం చెయ్యాలని అన్నారు సమస్యల పట్ల అతిగా ఆలోచించినప్పుడే ఆత్మహత్య లాంటి ప్రమాదకర ఆలోచనలు వస్తాయని అన్నారు ప్రతి సమస్యకూ పరిష్కారం మార్గం వుంటుందని తెలిపారు సరైన దృక్పధంతో ఆలోచిస్తే ప్రతి సమస్యకు పరిష్కార మార్గం లభిస్తుందని అన్నారు 21 వ వార్డు గణేష్ నగర్ కౌన్సిలర్ వేముల రవి మాట్లాడుతు మానసిక సమస్యల పరిష్కారం కోసం మైండ్ కేర్ అండ్ కౌన్సిలింగ్ సెంటర్ ను ప్రభుత్వం ఏర్పాటు చేసిందని దీని సేవలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో 21వ వార్డు కౌన్సిలర్ వేముల రవి మనో వికాస కేంద్రం సిబ్బంది వేముల అన్నపూర్ణ బూర కొండ ఉమ రాపెల్లి లత మరియు కార్మికులు పాల్గొన్నారు.

## సివిల్ సప్లై హమాలి సంఘం. ఏ ఐ టి యు సి అనుబంధ సంఘం కార్యాలయంలో సమావేశం నిర్వహణ

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:




కామారెడ్డి జిల్లా ఏఐటీయూసీ కార్యాలయంలో సివిల్ సప్లై హమాలి సంఘం. ఏఐటీయూసీ అనుబంధ సంఘం కార్యాలయంలో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి సివిల్ సప్లై హమాలి జిల్లా అధ్యక్షులు పి.బాలరాజ్ హాజరు కావడం జరిగింది. ఆయన మాట్లాడుతూ గత గతంలో సివిల్ సప్లై కార్మికులు ఆందోళన వల్ల 26 నుండి 29 రూపాయలకు ఎగుమతి ఎగుమతి రేట్లు పెంచడం జరిగిందని వీటిని జనవరి అమలు చేస్తావని ప్రభుత్వం తెలియజేయడం జరిగింది. అదేవిధంగా ఏరియర్స్ కూడా చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు అట్లాగే జిల్లాలో నిరుపేదలకు రేషన్ బియ్యం అందిస్తున్న కార్మికులకు కనీస వసతులు కల్పించాలని మహిళలకు పిఎఫ్ ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని సొంత జిల్లాలో 7 గోదాములకు ఇప్పటివరకు సొంత గోదాము లేక కోట్లాది రూపాయలు ప్రజాధనం వృధా అవుతుందని ఇప్పటికైనా సొంత గోదాములు నిర్మించాలని సొంత గోదాములు ఉంటే కార్మికులకు పని ఉంటుందని వారన్నారు. ప్రభుత్వం వెంటనే సివిల్ సప్లై అవ్వాలి అని ఔట్సోర్సింగ్ కార్మికుల గుర్తించాలని సొంత గోదాం లేక అనేక ఇబ్బందులు పాల్పడుతున్నామని ఇప్పటికైనా అధికారులు సొంత గోదాం నిర్మించాలని ఏఐటీయూసీ సివిల్ సప్లై హమాలిస్ యూనియన్ గా డిమాండ్ చేస్తున్నా అని కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పి.బాలరాజ్ బాజీ సివిల్ సప్లై, జిల్లా కోశాధికారి బాల్రాజ్, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు ఎల్.దశరథ్. మైపాల్ సాయిలు నాందేవ్ రాములు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## నిజాంపేట్ శ్రీ చైతన్య వసతి గృహంలో విద్యార్థి ఆత్మహత్య

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:



మొన్న మల్లారెడ్డి, నిన్న బాసర త్రిబుల్ ఐటీ, నేడు నిజాంపట్ శ్రీ చైతన్య వసతి గృహాల్లో విద్యార్థిని, విద్యార్థుల ఆత్మహత్యలు తల్లిదండ్రులకు గర్భశోకం మిగిలిస్తున్నాయి. క్షణిక ఆవేశంలో తీసుకున్న నిర్ణయాలు గొప్ప గా చదివి ఉన్నత స్థాయిలో ఉండాల్సిన విద్యార్థిని విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడడం కలకలం రేపుతుంది. వీరు ఎందుకు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు, అన్న విషయాలు ఇప్పటివరకు వెలుగు చూడకపోవడం దీని వెనుక ఏదో ఒక విషయాలు దాగి ఉండవచ్చునని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. మూడు రోజుల క్రితం త్రిబుల్ ఐటీ లో కామారెడ్డి ప్రాంతానికి చెందిన స్వాతి ప్రియ తన గదిలో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. ఈ ఘటన ఇంకా మరువక ముందే నిజాంపేట్ శ్రీ చైతన్య వసతి గృహంలో ఉంటున్న విద్యార్థి జెస్వంత్ గౌడ్ ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడడం సంచలం రేపుతుంది.హశ్రీ చైతన్య బాయ్స్‌హాస్టల్ క్యాంపస్ లో ఫస్ట్ ఇయర్‌హచదువుతున్న విద్యార్థి జశ్వాంత్ గౌడ్‌హఉరి వేసుకొని ఆత్మహత్య పాల్పడ్డారు. కామారెడ్డి ప్రాంతానికి చెందిన జశ్వంత్ గౌడ్‌హాసి.హజశ్వంత్ గౌడ్ తల్లి తండ్రులకు ఉరి వేసుకుని ఆత్మహత్యకుహా పాల్పడినట్లు సమాచారం అందించారు. యాజమాన్యం దగ్గరలో నిజాంపేట్ హెూలిస్టిక్ హాస్పిటల్ కిహతీసుకువెళ్లగా అప్పటికే జశ్వంత్ గౌడ్ చనిపోయినట్లు వైద్యులు ధృవీకరించారు. మృతి చెందిన విద్యార్థి కామారెడ్డి జిల్లాకు చెందిన వాసిగా పోలీసులు గుర్తించారు. ఇంకా పూర్తి సమాచారం రావాల్సి ఉంది.

## ఘనంగా బాలల దినోత్సవంలో పాల్గొన్న జిల్లా ఎస్పీ

జిల్లా ఎస్పీ శ్రీమతి సింధు శర్మ, ఐపిఎస్

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:



జిల్లా ఎస్పీ భారత మొదటి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. జయంతి సందర్భంగా జిల్లా ఎస్పీ బాలసదన్ పిల్లలతో కామారెడ్డి జిల్లా గర్ల్స్ హైస్కూల్లో బాలల దినోత్సవం జరుపుకున్నారు. ముఖ్యఅతిథిగా జిల్లా ఎస్పీ శ్రీమతి సింధు శర్మ ఐపిఎస్ హాజరయ్యారు. నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం బాలసదన్ పిల్లలచే స్వయంగా ఎస్పీ కేక్ కట్ చేయించడం జరిగింది. ఈ సందర్భంగా నృత్యం, విజ్ఞానం, సృజనాత్మక రచన, ఆటలు, పాటలు లాంటి విభాగాల్లో ప్రతిభ కనబరచిన చిన్నారులకు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ... ఉన్నత లక్ష్యం సాధించడానికి ఏకాగ్రత అవసరమనీ, ఇష్టపడి చదివితే సమగ్ర అభివృద్ధికి సూచికగా నిలుస్తాయని అన్నారు. ప్రతి విద్యార్థి ఉత్తమ విధ్యతో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అకాంక్షించారు. అనంతరం జిల్లా గర్ల్స్ హైస్కూల్లో జరుగుతున్న టీచర్స్ డే ప్రోగ్రాం లో పాల్గొని జిల్లా ఎస్పీ స్వయంగా షీ టీం 100 డైల్ సైబర్ క్రైమ్ గురించి అడిగి తెలుసుకొని వాటి ప్రాధాన్యత గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ విక్టర్,చందర్ నాయక్, కామారెడ్డి ఎస్ హెచ్ ఓ చంద్రశేఖర్ రెడ్డి, బాల సదన్ టీచర్లు పాల్గొన్నారు.

## స్టార్ చిల్డ్రెన్ హైస్కూల్‌లో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:పాల్వంచ:

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పాల్వంచ మార్కెట్ ఏరియాలో గల స్టార్ చిల్డ్రన్ హైస్కూల్ లో గురువారం నాడు బాలల దినోత్సవం వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కరస్పాండెంట్ జి భాస్కరరావు, ప్రిన్సిపాల్ జి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ బాల్యం భగవంతుడు ఇచ్చిన అమూల్యమైన వరమని, బాలల పసి మనసులు పూల తోటలో అప్పుడే పరిమళించిన పువ్వులని పేర్కొన్నారు. ఈ సందర్భంగా వ్యాసరచన, డ్రాయింగ్ మరియు ఆటల పోటీలలో విజేతలకు బహుమతులను ప్రధానం చేసినారు. ఈ కార్యక్రమంలో జీ.రమాదేవి, కె. మహేశ్వరి, ఝాన్సీ, ప్రశాంతి,స్వాతి,గీత, లక్ష్మి మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.




## బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు కోవూరు జగన్

నీలగిరి వార్త



నవంబర్ 14 బాలాల దినోత్సవాన్ని పురస్కరించుకొని శుభాకాంక్షలు తెలియజేసిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు మరియు నిజాంబాద్ నీల కంఠేశ్వర ఆలయ మాజీ చైర్మన్ కోవూరి జగన్. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుందని, రేవంత్ రెడ్డి విజన్ ఉన్న నాయకుడని కోవూరి జగన్ తెలియజేయడం జరిగింది.

## ఆయుధాలతో బెదిరించిన వ్యక్తులపై కేసు నమోదు

నీలగిరి వార్త

ఎల్లారెడ్డి మండలానికి చెందిన రుద్రారం గ్రామానికీ చెందిన గూడ అరవింద్ అనుమానాస్పదంగా ఎల్లారెడ్డి లోని మోడల్ స్కూల్ వద్ద తిరుగుచుండగా అక్కడ ఉన్న మహేష్ మరియు కాచర్ల చరణ్ మేదరి చరణ్ అను ముగ్గురు ఇక్కడ ఎందుకు తిరుగుతున్నావని అతన్ని అక్కడి నుండి పంపి వేయగా ఇట్టి విషయం మనసులో పెట్టుకొని బోడ అరవింద్ ఈనెల 13వ తారీఖున మోడల్ స్కూల్ అయిపోయిన తర్వాత మహేష్ 04.00 గంటల సమయంలో తన ఇంటికి వెళ్తుండగా మోడల్ స్కూల్ పక్కన ఉన్న వెంచర్ లోకి బోడ అరవింద్ మరియు అతని మిత్రులైన భాను ప్రసాద్ ఇర్ఫాన్ తాజుద్దీన్ నలుగురు కలిసి మహేష్ ను తిట్టి కొట్టి వారి వెంట తెచ్చుకున్న గొడ్డలి మరియు సైకిల్ చైన్ రింగ్ తో చేయబడిన ఆయుధాలను చూపి మరలా మా జోలికి వస్తే చంపేస్తామని బెదిరించినారని మహేష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపినారు.

## బాధిత కుటుంబాలకు చల్మెడ పరామర్శ



నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

వేములవాడ నియోజకవర్గ కోనరావుపేట మండలం శివంగలపల్లి గ్రామానికి చెందిన సింగిల్ విండో డైరెక్టర్ ఉప్పుల బాల్ రెడ్డి గుండెపోటుతో ఇటీవల మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను కొండాపూర్ గ్రామానికి చెందిన తీగల నరసయ్య గౌడ్ ఇటీవల మృతిచెందగా వారి కుటుంబ సభ్యులను నిమ్మపల్లి గ్రామంలోని పాస్టర్ సోమయ్య గుండెపోటుతో మృతిచెందగా అలాగే పాత్రికేయులు నరేష్ కరుణాకర్ తల్లి దేవవ్వ అనారోగ్యంతో మృతిచెందగా వారి కుటుంబ సభ్యులను, అలాగే అనారోగ్యంతో అదే గ్రామానికి చెందిన మాట్ల మల్లయ్య ఇటీవల మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను గురువారం బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు పరామర్శించి ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలియజేశారు వారి వెంట మండల అధ్యక్షుడు మల్యాల దేవయ్య ప్యాక్స్ చైర్మన్ లు బండ నరసయ్య రామ్మోహన్ రావు మాజీ ఎంపిపీ చంద్రయ్య గౌడ్ నాయకులు కదిరి శ్రీనివాస్ ప్రతాప్ రెడ్డి శివతేజ రవి మోహన్ తదితరులు ఉన్నారు.

## రిజిస్ట్రేషన్ సేవలు నిలిపివేసినట్లు వస్తున్న వార్తలు అవాస్తవం: డీఐజీ

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

నిజామాబాదు ఉమ్మడి జిల్లాలోని రిజిస్ట్రేషన్ కార్యాలయాలలో సేవలు నిలిపివేసినట్లు వస్తున్న వార్తలు అవాస్తవమైనవని స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖ నిజామాబాద్ డీఐజీ రమేశ్ రెడ్డి, జిల్లా రిజిస్ట్రార్ ప్రసూన లు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లాలోని పది రిజిస్ట్రేషన్ కార్యాలయాలలో సేవలు అందించడానికి అధికారులు సిద్ధంగా ఉన్నారని వారు పేర్కొన్నారు. కార్యాలయ సిబ్బంది ఎలాంటి బంద్‌లు పాటించడం లేదని స్పష్టం చేశారు. కొందరు దస్తావేజు లేఖర్లు మాత్రమే సేవలు నిలిపివేసినట్లు వారి దృష్టికి వచ్చింది దానికి రిజిస్ట్రేషన్ కార్యాలయాలకు ఎలాంటి సంబంధం లేదని పేర్కొన్నారు. జిల్లాలోని రిజిస్ట్రేషన్ కార్యాలయాలన్నీ తెరిచి ఉన్నాయని కావున ప్రజలు ఇట్టి విషయాన్ని గమనించి నేరుగా సంబంధిత సబ్ రిజిస్ట్రార్లను సంప్రదించి యాదవిధిగా రిజిస్ట్రేషన్ సేవలు పొందవచ్చు అని వారు వెల్లడించారు.

## లంచం తీసుకుంటూ ఏసీబీ వలలో లింగంపేట్ ఎస్సై

మళ్లీ పోలీస్ స్టేషన్లో కలకలం..

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

రెండు రోజుల క్రితం నిజామాబాద్ జిల్లా వర్ని ఎస్సై కృష్ణ కుమార్ స్టేషన్ బెయిల్ ఇవ్వడానికి లంచం తీసుకుంటూ రెడ్ హ్యాండెడ్ గా ఎసిబికి చిక్కిన, ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలోని పోలీస్ స్టేషన్లో ఇంకా పోలీస్ బాసులు అక్రమాలకు తావు కల్పిస్తున్నారు. వర్ని ఘటన తోనైనా పోలీస్ బాస్ లో మార్పు వస్తుందని అనుకున్నప్పటికీ, పోలీస్ బాసులలో ఎలాంటి మార్పు కనిపించడం లేదు. దర్జాగా అవినీతికి చోటు కల్పిస్తున్నారు. తాజాగా కామారెడ్డి జిల్లా లింగపేట ఎస్సై అరుణ్, రైటర్ రామస్వామి ఓ వ్యక్తి నుంచి లంచం తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడ్డారు. గురువారం పోలీస్ స్టేషన్ లోనే లంచం తీసుకుంటుండగా నిజామాబాద్ ఏసీబీ డీఎస్పీ శేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో ఇన్ స్పెక్టర్లు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.